నేటి దినపత్రిక
సూర్య
ఆదివారం
11 ఫిబ్రవరి 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల



## 11 నుండి నారా లోకేష్

# 'శంఖారావం'

**యువగళం పాదయాత్రలో లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో 'శంఖారావం' కార్యక్రమం**

**రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకే లోకేశ్ 'శంఖారావం'కు శ్రీకారం**

**మీడియాతో టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ**

**ఒంగోలు, మేజర్‌న్యూస్ :** జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పూరించిన నాధమే శంఖారావం అని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నూకసాని బాలాజి మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టీడీపీ 'శంఖారావం' అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టారు. నారాలోకేష్ రాష్ట్రవ్యాప్తంగా శంఖారావం చేపట్టనున్నారు. ఇందులో భాగంగా రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటించనున్నారు. ఒక్కరోజులో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుంది. శంఖారావం ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా నోట్ చేస్తారు. శంఖారావం ద్వారా బాబు హామీ-భవిష్యత్తుకు హామీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ చేరువవుతారు. ఇప్పటికే యువగళం పాదయాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్నీ గ్రామాల్లో, పట్టణాల్లో నారా లోకేశ్ గారు పర్యటించారు. జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై, అరాచక పాలనపై గొంతెత్తి ప్రజలకు మద్దతుగా నిలిచారు. వైఎస్సార్‌సీపీ నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా నారా లోకేష్ భరోసా ఇచ్చారు. యువగళం పాదయాత్రను ఉత్తరాంధ్రలో కొనసాగించాలనుకున్నా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌తో అడ్డంకులు ఎదురయ్యాయి. శంఖారావం పార్టీ కార్యకర్తలు నారా లోకేష్ వైపు మరింత చేరువయ్యేలా చేస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు నేరుగా నారా లోకేష్‌తో తమ అభిప్రాయాలను మిగతాది 3లో..

## ఎన్నికల విధుల్లో పాల్గొనే

# సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి



**క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి**

**వీడియో కాన్ఫరెన్స్‌లో సిఈవో ముఖేష్ కుమార్ మీనా కలెక్టర్లకు ఆదేశం**




**ఒంగోలు, మేజర్‌న్యూస్ :** ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రత్యేక ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీ.వీ.టీ, వీ.ఎస్.టీ, ఎం.సీ.సీ. హోమ్ ఓటింగ్ టీములను త్వరగా నియమించి ఈ నెలాఖరులోగా వారికి అవసరమైన శిక్షణ కూడా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీ.ఈ.ఓ) ముఖేష్ కుమార్ మీనా స్పష్టం చేశారు. వచ్చే లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లపై శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ, డీ.ఆర్.ఓ ఆర్. శ్రీలత, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీ.ఈ.ఓ మాట్లాడుతూ గత నెలలో ప్రచురించిన ఓటర్ల తుది జాబితా అనంతరం వచ్చిన క్లెయిమ్స్‌ను త్వరగా క్లియర్ చేయాలని చెప్పారు.

తొలగింపుల కోసం వచ్చిన దరఖాస్తులు మొత్తం ఓట్లలో 0.1 శాతం కంటే ఎక్కువగా ఉంటే తమ అనుమతి తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. క్లిష్టమైన పోలింగ్ కేంద్రాలను తక్షణమే గుర్తించాలని, లాజిస్టిక్, కమ్యునికేషన్ ప్రణాళికను కూడా సిద్ధం చేయాలని ఆదేశించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులో లేని పోలింగ్ కేంద్రాలకు సమీపంలోని ఏ.పీ.ఫైబర్ నెట్ నుంచి కనెక్షన్ ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పాలుట్ల, చెంచు కాలనీలకు బస్సు వెళ్లే అవకాశం లేనందున కమాండర్ జీపుల్లో పోలింగ్ పార్టీలను తరలిస్తామని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్.డీ.ఓలు విశ్వేశ్వరరావు, జాన్ ఇర్విన్, ఇతర ఈ.ఆర్.ఓ.లు, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాస రావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో మాగుంట ఉద్వేగ ప్రసంగం



ఒంగోలు, మేజర్‌న్యూస్:

ప్రస్తుత 17వ పార్లమెంటు సమావేశాలలో ఈ చివరి రోజున ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి గారు మాట్లాడుచూ 140 కోట్ల మంది దేశ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 543 పార్లమెంటు సభ్యులలో నేను కూడా సభ్యుడైనందుకు నాకు చాలా గర్వంగా ఉన్నది. గతంలో నేను ఎంతోమందిని లోక్ సభ స్పీకర్లను చూసాను కాని అందరి సభ్యులయడల మీ సఖ్యత చాలా హర్షణీయమన్నారు. కోవిడ్ సంక్షోభంలో మన దేశ ప్రజలకు ప్రియతమ ప్రధాన మంత్రి, నరేంద్ర మోదీ చేసిన కృషి ప్రపంచ ప్రశంశలు అందుకోన్నదని దానకి ఆయనకు కృత్ణతలు తెలుపు చున్నాను. అయోధ్యలో రామాలయం నిర్మిచినందుకు దక్షినాది ప్రజలు కూడా నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుచున్నారు. ఆయన మన దేశానికి ప్రధాన మంత్రిగా వుండడం దేశానికి ఏంతో మంచిదని మా రాష్ట్ర ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడూ చెప్పేవారు. అందరు పార్లమెంటు సభ్యులు ఉపయోగార్థం పార్లమెంటు భవనంలో సెంటర్ హాల్ ఒకటి నిర్మించాలని కోరారు.

ఈ ఇదు సంవత్సరాలు అన్ని విషయాలలో సహకరించిన పార్లమెంటు సహచర సభ్యులకు, సిబ్బందికి, సెక్యూరిటీకి తదితర సంబందీకుల కృత్ణతలు తెలియజేయుచున్నాను. వచ్చే 18వ పార్లమెంటుకు కూడా మనందరం మరల రావాలని భగవంతుని నేను మనసారా కోరుకొనుతున్నానని తెలిపారు.

## పీవీకి భారతరత్న వరించడం తెలుగు జాతి గర్వించదగ్గ విషయం

**- గాదె మధుసూదన్ రెడ్డి**



బాపట్ల టౌన్,మేజర్న్యూస్: మాజీ ప్రధాని పివి నరసింహారావుకు భారతరత్న రావడంపై హర్షం వ్యక్తం చేసిన మాజీ మంత్రివర్యులు గాదె వెంకటరెడ్డి మరియు బాపట్ల నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకులు గాదె మధుసూదన రెడ్డి. ఈ సందర్భంగా గాదె వెంకటరెడ్డి మాట్లాడుతూ నిజమైన దార్శనికుడు, పండితుడు, బహు భాషావేత్త, గొప్ప రాజనీతిజ్ఞుడైన పీవీ నరసింహారావుకు భారతరత్న రావడం తెలుగు వారందరికీ గర్వకారణం.విప్లవాత్మకమైన ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి, ఇండియాను ఆర్థిక శక్తిగా మార్చేందుకు పునాది వేసిన వ్యక్తిని భారతరత్న తో సత్కరించడం భారతీయులందరికీ ఇది సంతోషదాయకమైన విషయం అని కొనియాడారు. అలాగే వ్యక్తిగతంగా పీవీ నరసింహారావు తో నాకు మంచి పరిచయం. కాంగ్రెస్ పార్టీలో నా ఉన్నతికి ఎంతో సహకరించిన మహానుభావుడు పీవీ నరసింహారావు అని ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు గాదె వెంకటరెడ్డి గుర్తు చేసుకున్నారు. భారతరత్న రావడం ఎంతో హర్షించదగ్గ విషయమని, తెలుగుజాతి గర్వించదగ్గ విషయమని గాదె మధుసూదన రెడ్డి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## పీవీకి భారతరత్న తెలుగువారు గర్వించే క్షణం: కోన రఘుపతి




బాపట్ల టౌన్,మేజర్న్యూస్: దేశ ప్రధానిగా సేవలందించిన పీవీ నరసింహారావు కి భారతరత్న పురస్కారం వరించడం సంతోషకరం. తమ అద్భుత ఆర్థిక సంస్కరణలతో దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన వ్యక్తి పీవీ నరసింహారావు వారికి ఈ అత్యున్నత పురస్కారం లభించడం, తెలుగువారిగా మనమంతా గర్వించదగ్గ విషయం అని అన్నారు.ఈ సంద ర్భంగా పీవీకి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఫిబ్రవరి 7వ తారీకు రోడ్ షో లో బాపట్ల కు వచ్చిన సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడిన మాటలు చాలా అభ్యంతకరంగా వ్యాఖ్యానించారని. ఆయనేం పీకాడు, ఈయనేం పీకాడు అని మాట్లాడితే షర్మిల కాబట్టి సరిపోయింది అదే ఇంకొకరు అయితే బాపట్ల కూడా దాటనిచ్చే వాళ్లం కాదు.పెయిడ్ ఆర్టిస్టులు, పేయింగ్ గెస్టు, ఎంతమంది వచ్చినా వైయస్ జగన్మోహన్ రెడ్డి ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎవరూ ఏమీ చేయలేరని విలువలతో కూడిన రాజకీయాలు చేయాలన్నారు.

## రహదారిని దిగ్బంధించి చెక్కుల పంపిణీ



భట్టిప్రోలు,మేజర్న్యూస్: వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని అధికార పార్టీ నాయకులు, అధికారులు మండల కేంద్రమైన భట్టిప్రోలు నడిబొడ్డున రథం వద్దనున్న ప్రధాన రహదారి మార్గం పై ఏర్పాటు చేయడంతో, వాహనదారులు,పాద చారులు,గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. గ్రామంలో ఇరుకు రోడ్లగుండా ట్రాఫిక్కును మళ్లించారు.దీంతో ఈ రోడ్డు మార్గంలో వెళ్లే స్కూల్ బస్సులు,రైలుకు వెళ్లే ప్రయాణి కులు, ఎరువుల దుకాణాలకు,పచారీ షాపులకు సరుకులను చేరవేసే వాహనాల రాకపోకలు కొన్ని గంటల పాటు నిలిపివేశారు.ప్రధాన రహదారిపై టెంట్లు వేసి,కుర్చీలను ఏర్పాటు చేసి సభ నిర్వహించటం ఏమిటని గ్రామస్తులు పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటే చెక్కుల పంపిణీకి వచ్చిన మహిళలకు భోజన వసతి,ఎండ వేడిమి లో, రోడ్లపైనే నిలబడి చేయవలసిన దుస్థితి ఏర్పడిందని పలువురు డ్వాక్రా మహిళలు వాపోయారు.

# కోన రఘుపతిని ఎన్నికల్లో ఓడించి ఇంటికి పంపుతా: సతీష్ పభాకర్



బాపట్లటౌన్, మేజర్న్యూస్:రాష్ట్రంలో ఏర్పడేది ఉమ్మడి ప్రభుత్వమే. బాపట్లలో గెలిచేది ఉమ్మడి అభ్యర్థి రాసి పెట్టుకో కోన రఘుపతి. సీట్ నాకు వచ్చిన సరే సర్వేలు ఆధారంగా ఎవరికిచ్చినా సరే అందరం ఏకమై నిన్ను ఓడిస్తాం. జగన్ లో గన్ ఉంది గంజా యిలో గన్ ఉంది మా చేతిలో అధికారం ఉందని అరా చక పాలన సాగిస్తున్న నీ పతనానికి తొలిమెట్టు నేనవు తా.బాపట్ల పట్టణం ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ నిర్వహించిన పత్రికా సమావేశంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి దిగి లేదు నాకు అవకాశం రాకుండా వేరే అభ్యర్థికి సర్వేలు ఆధారంగా ప్రకటించిన సరే కోన రఘుపతిని ఓడించి ఇంటికి పంపుతా అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకించి మాట్లాడుతూ దుర్మార్గుడు, రాక్షసుడుగా ప్రవర్తించి అవినీతి అక్రమాల దౌర్జన్యాలకు పాల్పడిన ఎమ్మెల్యే కోన రఘుపతిని ఓడించి మన బాపట్ల ను కాపాడుకుందాం. భవిష్యత్తులో ఎమ్మెల్యే కోన చేసిన అక్రమాలు అన్యాయాలు ఏ ప్రభుత్వం వచ్చిన బయటకు తీస్తా వదిలి పెట్టే ప్రసక్తే లేదు. కోన కు సీటు కేటాయిస్తే ఓడించి తీరుతా నువ్వు చేసిన అభివృద్ధి నేను చేసిన అభివృద్ధి పై చర్చకు రాగలవా.నాలుగు రోడ్లు వేసి అభివృద్ధి చేశా అనటం ఏంటి.నీ బినామీలు అందరూ బయటకు వస్తారు ఎక్కడికి పోలేరు గుర్తు పెట్టుకో.ఇసుక ఎక్కడ ఎంత తవ్వావు ఎంత తవ్వింది అన్నీ బయటకు తీస్తా. ప్రజాప్రతినిధి అంటే భయపెట్టి బెదిరించి పాలన చేయటం కాదు.రెండో పంట కోసం సాగు నీరు ఇవ్వ లేకపోతున్నారు ఇదేనా నీ పాలన. రాజకీయాల్లో హత్యలు ఉండవు ఆత్మహత్యలే. దుప్పట్లు తీసుకుని ముసుగు వేయటం మభ్య పెట్టడం ఎన్నిసార్లు ముసుగు వేస్తావు, ప్రజలు ఆలోచించుకుని ఓటు వేయండి. మీ కళ్ళ ముందు జరిగిన సందర్భాలు చూసి ఓటు వేయండి అని ప్రజలను కోరారు.బాపట్ల నుంచి నిన్ను ఓడించి బయ టకు పంపించే దాకా అవిశ్రాంతంగా పని చేస్తా.వైసీపీ రాదు నువ్వు గెలవవవు గుర్తు పెట్టుకో గంజాయి నీ నాయకులు చేత అందిస్తున్నావ్. ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర అమ్ముతున్నారు, ఆర్ట్స్ కాలేజ్ దగ్గర అమ్ముతు న్నారు,అగ్రికల్చర్ కాలేజ్ దగ్గర అమ్ముతున్నారు. ఎవరికన్నా సమాచారం ఉండి పట్టుకుంటే వైసిపి నాయకులని వదిలేయమంటున్నావు. బాపట్ల మున్సి పాల్టీలో చరిత్రలో ఫిబ్రవరి నెలలో రెండు రోజులకు ఒకసారి కుళాయిలు ద్వారా నీరు ఇచ్చిన పరిస్థితి ఎప్పుడు లేదు ఇప్పుడే ఈ పరిస్థితి.చెరువు మా నాన్న తెచ్చాడు, జిల్లా నేను తెచ్చా అది మా నాన్న తెచ్చాడు. మెడికల్ కాలేజ్ నేను తెచ్చా అని చెప్పుకోవడమే మిగిలిన నాయకులు ప్రజాప్రతినిధులు ఎవరు చేయలేదు బాపట్ల కు అన్నీ నువ్వు మీ నాన్ననేనా చేసింది ఎన్నాళ్ళు ఇలా చెప్తావు.అన్నీ పార్టీల నాయకులు రఘుపతిని ఓడించి పంపించండి. సౌమ్యుడు మంచివాడు అనుకుని నిన్ను ఎన్నుకుంటే అన్నీ దుర్మార్గాలు పాపాలు చేశావు. ఎమ్మెల్యే కోన ను ఓడించి పంపించేందుకు అందరూ కలిసి రండి అని పిలుపునిచ్చారు. టిడిపి,జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్దిని గెలిపించి తీరుతామని అన్నారు.

## భారతీ జనతా పార్టీకి తిరువీధుల శంకర్ ప్రసాద్ రాజీనామా



బాపట్ల టౌన్,మేజర్న్యూస్:బాపట్ల పత్రికా సమావేశంలో తిరువీధుల శంకర ప్రసాద్ అడ్వకేట్ & నోటరీ గాపనిచేస్తూ గతంలో కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేసి 2019లో అమిత్ షా వచ్చినప్పుడువిజయవాడలో బి.జె.పి. పార్టీలో జాయిన్ అయ్యి స్టేట్ బి.జె.పి.యస్.టి.మోర్చ కోశా ధికారిగారాష్ట్ర ఉపాధ్యక్షులు గా పనిచేసినప్పటికి ఈ 9 సంవత్సరాలలో బి.జె.పి.లో ఎలాంటి నామినేట్పదవులు గానీ, పార్టీలో మెయిన్ కమిటీలలో ఒక యస్.టి. కూడ నియమించలేదు. బాపట్లమరియు కొన్ని జిల్లాలలో ఇప్పటికి యస్.టి. మోర్చ అధ్యక్షులు లేరు. జిల్లా కమిటీలలో ఒక యస్.టి.ని కూడ నియమించుకొనలేదు. దానికి తోడు ఈ రాష్ట్రములో 12 లక్షల జనాభా గలమైదాన ప్రాంత ట్రైబల్ తెగలలో యానాదులు వున్నప్పటికి ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీవారిని గుర్తించి యమ్.యల్.ఎ, యమ్.యల్.సి గాని ఇతర నామినేటె పదవులలో నియమించకుండా ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. మా యానాదులకు ఏ రాజకీయ పార్టీ గుర్తిస్తుందో వారికి మా యానాది పోరాట సమితి మద్దతు తెలపాలని మా కమిటీ సభ్యులునిర్ణయించుకొని గత వారం పార్టీ పెద్దలకు పోస్టులో పంపించటం జరిగింది. వారి నుండి ఎలాంటీ స్పందన లేనందున వారికి గిరిజనులు అక్కర్లేదు ఉద్దేశ్యముతో భారతీయ జనతా పార్టీ కి రాజీనామా చేశానని తెలిపారు. రాబోయే రోజులలో మా జాతికి ఎవరైతే సపోర్టు చేస్తారని భరోసా యిస్తారో వారికి మా సంఘం తరుపున మద్దతు ఇస్తామని తెలిపారు.

## వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ



భట్టిప్రోలు,మేజర్న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ప్రతి పథకాన్ని మహిళలు ప్రతి కుటుంబంలో వినియోగించుకుని ఆర్థికంగా,సామాజికంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని వేమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు అన్నారు.శనివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు రథం సెంటర్లో వైయస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల సమైక్య అధ్యక్షురాలు అధ్యక్ష వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న అశోక్ బాబు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి చూపిన బాటలో తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారు. సభలో1009 పొదుపు సంఘాల కు రూ 8 కోట్ల12 లక్షల72 వేల 766 ల చెక్కును గ్రామై క్య సంఘానికి అందించారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,వైయస్ రాజశేఖర్ రెడ్డి ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.సభ ప్రారంభానికి ముందు పలువురు చిన్నారులు,జానపద నృత్యాలు.కోలాట ప్రదర్శనలు గావించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకటలలితా మల్లేశ్వరరావు,జడ్పిటిసి తిరువీధులు ఉదయ భాస్కరి బాలాజీ,మండల వైస్ ఎంపీపీలు కౌతరపు పిచ్చయ్యశాస్త్రి,మల్లోలు ఉషారాణి,భట్టిప్రోలు,సూరేపల్లి పిఏసిఎస్ చైర్పర్సన్లు గుమ్మడి సాంబశివరావు,గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు(చినబుజ్జి),గ్రామ సర్పంచ్ ధారా రవికిరణ్మయిచ న్నయ్య,ఇ వో పి ఆర్ డి.టి ఊహారాణి,పలు గ్రామాల సర్పంచులు,మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు,మండల పరిధిలోని పలు డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు రెండు ఎకరాల భూమి పంపిణీ చేయాలి




బాపట్ల టౌన్,మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (భారత్ ఖేత్ మజ్దూర్ యూనియన్) బాపట్ల పట్టణం శృంగారపురం బి కే ఎం యు జిల్లా కార్యాలయంలో వ్యవసాయ కార్మికుల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి జెల్డి భాగ్య శ్రీధర్. ఈ సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ కూలీలకు ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు పంపిణీ చేయవచ్చని అన్నారు. బాపట్ల జిల్లాలో వేలాది ఎకరాలు పడవుగా ఉన్న ఆ భూములు పేదలకు పంపిణీ చేయడం లేదని ఆ భూములు పెద్దలు, మోతుపరి రైతులు, పారిశ్రామిక వేత్తల చేతుల్లో ఉందని ప్రభుత్వాలు స్వాధీనం చేసుకొని పంపిణీకి సిద్ధం కావాలని అధికార పార్టీ తిరిగి అధికారం కోసం సంక్షేమ పథకాలు అంటూ అమలు చేస్తూ పేదవాడిని దగా చేస్తుందని అన్నారు. వ్యవసాయ కార్మికుడు సమాజంలో గౌరవంగా జీవించాలంటే భూ పంపిణీ చేయాలని భూ పంపిణీ ద్వారానే పేదవాడు సమాజంలో గౌరవంగా జీవిస్తాడని కావున భూస్వాముల ఆధీనంలో ఉన్న వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకొని ప్రతి పేద కుటుంబానికి కౌలుదారులకు రెండు ఎకరాలు భూ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు భూ పంపిణీ చెయ్యని పక్షంలో భూ పోరాటాలకు సిద్ధం కావాలని రైతులకు పిలుపునిచ్చారు శ్రీధర్. ఈ కార్యక్రమంలో కోకి శ్రీనివాస్ రెడ్డి, బావిరెడ్డి దేవిరెడ్డి, సన్నమూరి శ్రీనివాసరావు, బక్క రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సికా బాపట్ల జిల్లా అధ్యక్షులుగా పుప్పాల శేష తల్ప సాయి



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల పట్టణం కారుమూరి హనుమంతరావు నాయుడు కాలనీ వాసి పుప్పాల శేష తల్ప సాయి బాబుని సౌత్ ఇండియా కాపు అసోసియే షన్ బాపట్ల జిల్లా అధ్యక్షు లుగా నియమిస్తూ సికా ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు వేల్పూరి శ్రీనివాసరావు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుప్పాల సాయి మాట్లాడుతూ అందరికీ సామాజిక న్యాయం, ఆర్థిక న్యాయం, రాజకీయ న్యాయం సాధించుటము అవినీతిని అంతం చేయడం, రాష్ట్ర దేశ అభివృద్ధి కోసం రాజ్యాంగ రక్షణకు ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి కాపు, తెలగ, బలిజ, ఒంటరి, తూర్పు, మున్నూరు కాపు,కులస్తుల కోసం పెద్దన్న పాత్రలో నిరంతరం మరో స్వాతంత్ర పోరాటం చేస్తానని అన్నారు.

## మాజీమంత్రి నారాయణ పై దాడి దుర్మార్గం

**- వేల్పూరి శ్రీనివాసరావు**

భట్టిప్రోలు,మేజర్న్యూస్: రాష్ట్ర మాజీ మంత్రి,టీడీపీ నాయకులు పీ.నారాయణ పై, నారాయణ ఆఫీసు మీద పోలీసు దాడి,కక్ష సాధింపు చర్య అని సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు విమర్శించారు.టిడిపి నుండి జగన్ జైలు బెయిల్ పార్టీ లోకి రాలేదని కక్ష సాధింపు చర్యలు లో భాగంగా డ్రగ్స్ కంట్రోల్ అధికారులు,అనుమతి లేని ఫార్మాసి మందులు వాడుతున్నారనే సాకుతో హాస్పిటల్ లో కాకుండా, నారాయణ ఇంటిలో తనిఖీలు చేయడం సిఎం జగన్ కుట్రలో భాగమేనని కాపు ఉద్యమ నేత శ్రీనివాసరావు ఆరోపించారు.జగన్ డైరెక్షన్ లో డ్రగ్స్ డీ. జి. కొల్లి రఘురామిరెడ్డి యాక్షన్ చేయడం సిగ్గుచేటన్నారు.జగన్ నేరాలు ఘోరలు గురించి సొంత చెల్లి షర్మిల చెప్పడంతో జగన్ కు మతి పోయింది అని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# పిల్లలు ఆనందంగా ఉంటేనే ప్రపంచం పచ్చగా ఉంటుంది

**పిల్లల్లో ప్రతిభాపాఠవాలు పెంపొందేందుకు బాలోత్సవం ఎంతో ఉపయోగకరం**

**మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పిల్లలు ఆనందంగా ఉంటేనే ప్రపంచం పచ్చగా ఉంటుందని మాజీ ఎంఎల్సి విఠపు బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న పిల్లల ప్రథమ పండుగ ప్రకాశం బాలోత్సవం శనివారం ముగిసింది. జిల్లాస్థాయిలో ఈ నెల 9,10 తేదిలలో ఒంగోలులోని పివిఆర్ బాలుర పాఠశాలలో ఈ బాలోత్సోవాలు నిర్వహించారు. జిల్లా నలుమూల నుంచి సుమారు నాలుగు వేల మంది విద్యార్థులు ఈ బాలోత్సవంలో భాగస్వాములయ్యారు. రెండోరోజు ముగింపు సభ బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలోత్సవం కమిటీ నుంచి కొమ్మోజి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. మాజీ ఎంఎల్సి విఠపు బాలసుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా మాట్లాడారు. పిల్లల్లో ఉన్న ప్రతిభాపాఠవాలు, వారిలోని అభిరుచులను పెంపెందించడానికి బాలోత్సవాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. బాలోత్సవాల నిర్వహణ వెనుక ఎంతో కష్టం దాగి ఉందని, ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చాల్సి ఉందని వివరించారు. ఎంత శ్రమ కోర్చినా పిల్లల పండుగ చూసి మైమరిచి పోవడం జరుగుతోందన్నారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఏడాది మరింత ఎక్కువ మంది విద్యార్థులతో ఒంగోలు బాలోత్సవం జరపాలని ఆకాంక్షించారు. మంగమ్మ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ ఎవి పుల్లారావు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో ప్రశ్నించేతత్వం ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. అమరావతి బాలోత్సవాల నిర్వహకులు డివి. రాజు మాట్లాడుతూ భవిష్యత్తుల్లో మన విద్యావిధానంలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఆనంద్ గ్రానైట్స్ అధినేత కోదండపాణి మాట్లాడుతూ విద్యార్థుల గ్రేడ్ తో పాటు వారిలోని ప్రతిభను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. పివిఆర్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధిక మాట్లాడుతూ బాలోత్సవాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఎక్కువగా భాగస్వామ్యం చేసి.. ప్రోత్సహించాలని కోరారు. సభ అనంతరం రెండు రోజుల పాటు బాలోత్సవంలో పాల్గొని వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విజేతలైన విద్యార్థులకు అతిథుల చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ రెండు రోజుల బాలోత్సవంలో లోపాలను సవరించుకొని ఇదే స్ఫూర్తితో వచ్చే ఏడాది ఎక్కువ మంది విద్యార్థులతో ప్రకాశం బాలోత్సవాన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు బాలోత్సవం కమిటీ నిర్వాహకులు కె.సుబ్రహ్మణ్యం, ఓ.వీరారెడ్డి, డి.వీరాంజనేయులు, యు.భాస్కర్, బి.తిరుపతయ్య, ఎకె. అబ్దుల్ హై, కె. నరసింహారావు, దామా శ్రీనివాసులు, సిహెచ్.వినోద్, కెఎఫ్. బాబు, జి.ఉమామహేశ్వరి, వి. బాలకోటయ్య, బి.లక్ష్మీనారాయణ, అమరావతి బాలోత్సవం నిర్వాహకులు యువి.రామరాజు పాల్గొన్నారు. రెండోరోజు బాలోత్సవంలో శనివారం విద్యార్థులు రెట్టింపు ఉత్సాహంతో పాల్గొన్నారు. బ్రేక్ ఫం వేస్ట్, మట్టితో బొమ్మలు చేయడం, తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ బాషలలో వృకృత్వపోటీలు నిర్వహించారు. పద్యభావం, మెమోరి టెస్ట్, స్పెల్ బి, జానపద నృత్యం,ఇంగ్లీషు రైమ్స్,శాస్త్రీయ నృత్యం, తెలుగు రైమ్స్, లఘు నాటిక, దేశభక్తి గీతాలపాన, కోలాటం ప్రదర్శనలు ఇచ్చారు. ప్రతి విభాగాలలో విద్యార్థులు, జూనియర్లు, సీనియర్లుగా పాల్గొని అలరించారు. కోలాటం ప్రదర్శన విద్యార్థులను ఎంతో ఆకట్టుకుంది. విద్యార్థులు వేలాదిగా తరలిరావడంతో బాలోత్సవం నిర్వహణ ప్రాంతమైన పివిఆర్ బాలుర పాఠశాల ప్రాంగణం రెండులపాటు సందడిగా మారింది.

# మెప్మాలో నిధుల గోల్‌మాల్‌పై విచారణ చేపట్టండి

**జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌కి టిడిపి నేతలు వినతి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మెప్మాలో జరిగిన అవినీతి కుంభకోణంపై విచారణ చేయించి, దోషులను కఠినంగా శిక్షించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌కు టిడిపి నేతలు విజ్ఞప్తి చేశారు. శనివారం ప్రకాశం భవనంలో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వినతి రూపంలో మెప్మాలో జరిగిన అవినీతి కుంభకోణంపై కలెక్టర్‌కు వివరించారు. మెప్మాలో అవినీతి కుంభకోణంపై విచారణ చేయించాలన్నారు. లేఖను పరిశీలిస్తే... రుణాలు ఇచ్చినటువంటి ఆయా బ్యాంకుల మేనేజర్లు, నకిలీ డ్వాక్రా సంఘాలను సృష్టించిన అధికార వైసిపి పార్టీ నాయకులు అందరూ కలిసి కుమ్మక్కయి భారీగా మెప్మాలో అవినీతి చేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ తరఫున మేము ఆరోపణలు చేయడం జరిగింది. మా ఆరోపణలకు ప్రతిస్పందిస్తూ నగర ప్రథమ పౌరురాలు అయినటువంటి ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ శ్రీమతి గంగాడ సుజాత గారు 07-01-2024వ తేదీన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాలో నగరపాలక సంస్థ పరిధిలో బ్యాంకుల పేర్లను కూడా ఉదహరిస్తూ, నాలుగు బ్యాంకుల పరిధిలో ఇప్పటివరకు 12 కోట్ల రూపాయల వరకు కుంభకోణం జరిగిందని, ఇంకా ఎంత జరిగుంటుందోనని, వివరాలు సేకరిస్తున్నామన్నారు. స్వయంగా నగర ప్రథమ పౌరురాలు అయినటువంటి మేయర్ గంగాడ సుజాత, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాలో 12. కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, నకిలీ సంఘాల పేరుతో అమాయక డ్వాక్రా మహిళలకు తెలిసి మరియు తెలియకుండా వారి పేర్ల మీద బ్యాంకు రుణాలు తీసుకొని వారిని మోసం చేశారని ధృవీకరించడం జరిగిన తరువాత కూడా ఇంతవరకు ఎవరి మీద చర్యలు తీసుకోకుండా, మెప్మా అధికారులు బ్యాంక్ అధికారులతో 'కుమ్మక్కయి ఈ నెల అనగా ఫిబ్రవరి 8వ తేదీనుండి బోగస్ సంఘాలకు సంబంధించి రుణాలు మొత్తం కడుతూ ఖాతాలు కనిపించకుండా రికార్డులు తారుమారు చేస్తున్నారు. తక్షణమే తమరు బ్యాంక్ అధికారులకు మరియు మెప్మా అధికారులకు ఈ బోగస్ సంఘాల రుణాల గురించి సరైన సూచనలు ఇవ్వాలని అదేవిధముగా విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించి అధికార దుర్వినియోగానికి పాల్పడిన మెప్మా టి. రవికుమార్‌ని, సిఎంఎం డి. చిన్న కొండయ్యని సస్పెండ్ చేసి దీనికి కారకులు అయినటువంటి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఇతర అధికారులైన సివోలు, నకిలీ డ్వాక్రా సంఘాలను సృష్టించిన అధికార వైసిపి పార్టీ నాయకులు మీద చట్ట పరమైన చర్యలు తీసుకోని భావిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాలో జరిగిన అవినీతి సంఘటనలపై సమగ్ర విచారణ జరిపించి, అమాయకులైన పేద, మధ్య తరగతికి చెందినటువంటి డ్వాక్రా సంఘాల మహిళలలో నమ్మకం ఆత్మవిశ్వాసం నింపి వారికి న్యాయం చేయాలని కోరారు.

కలెక్టర్‌ను కలిసిన వారిలో నాయకులు ఎద్దు శశికాంత్ భూషన్, బండారు మదన్, తప్పరపల్లి రవితేజ, అబ్బూరి శ్రీనివాస్, గోగినేని రామారావు, కొల్లూరి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం, జనసేన కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తేనే రాష్ట్రం అభివృద్ధి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికలలో గెలిపి లక్ష్యంగా ప్రజలకు అవగాహనపరిచి తెలుగుదేశం, జనసేన రాష్ట్రంలో అధికారం చేపడితేనే అభివృద్ధి చెందుతుందని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు ఓగి బోయిన వెంకట్ యాదవ్, నర్రా సుబ్బయ్యలు అన్నారు. శనివారం మండలంలోని లింగినేని వారి పాలెం, పుల్ల మెరక, గ్రామాలలో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనాలలో పరిశ్రమలు రావు ఆదాయం సృష్టించడం చేతకాక అప్పులు తెచ్చి బండి లాగిస్తున్నారు. భారం అంతా మనపై మన బిడ్డలపై పడుతుందన్నారు ఈ విషయాన్ని గమనించండి మన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని అలాగే రేపల్లె నియోజకవర్గంలో మరల శాసనసభ్యునిగా అనగానే సత్యప్రసాద్ ను గెలిపిం చుకోవాలని నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ సూపర్ సిక్స్ ఆరు గ్యారింటీలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము, టిడిపి మండల అధ్యక్షుడు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దున్న సంగీతరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంపిటీసీ రామారావు, ఎల్లారయ్యా, మోర్ల సుబ్బారావు రాజేష్ ఖన్నా, కూచిపూడి మోహనరావు, ఎల్లయ్య, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## 12న జయహొ బీసీను విజయవంతం చేయాలి

**- మండల టిడిపి కన్వీనర్ పోకూరి**

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 12వ తేదీన జరుగు మల్లిలో సాయంత్రం 5 గంటలకు జయహెూ బీసీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్ర బాబు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ జయహెూ బీసీ కార్యక్రమంకు కొండేపి శాసనసభ్యులు డాక్టర్ డోలసీ బాల వీరాంజనేయ స్వామి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దామజాల సత్య ముఖ్య అతిథిగా హాజరవుతారని కన్వీనర్ రవీంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమంకు పార్టీ కార్యకర్తలు, నాయకులు, గ్రామ తెలుగు యువత తెలుగు మహిళలు, నియోజకవర్గ మండల గ్రామస్థాయి బీసీ నాయకులు, బీసీ ప్రజానీకం తప్పనిసరిగా ఈ జయహెూ కార్యక్రమంకు హాజరు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల తెలు గుదేశం పార్టీ కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు తెలిపారు.

## ఎస్సై రమేష్‌బాబును కలిసిన టిడిపి నేతలు

పీ.సీ.పల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పీసీపల్లి ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన టి.రమేష్ బాబును టిడిపి మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పీసీపల్లికి నూతనంగా ఎస్సై రావడం పట్ల శనివారం పోలీస్ స్టేషన్లో కలిసి శాలవాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి కోమనుకుంట్ల వీరయ్య, పిచ్చిరెడ్డి మూలే సత్తిరెడ్డి, శ్యాంసన్, తదితరులు పాల్గొన్నారు.

## 11 నుండి నారా లోకేష్ 'శంఖారావం'

(మొదటి పేజీ తరువాయి)

పంచుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు.

ఈ పత్రికా సమావేశ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి అడకా స్వాములు, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు నందికనుమ బ్రహ్మయ్య, జిల్లా మీడియా కోఆర్డినేటర్ బెజవాడ మురళీకృష్ణ పాల్గొన్నారు.

## ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

**జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా రమణయ్య, ప్రసాద్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం అయ్యింది. శనివారం ఒంగోలులోని ఆ సంఘ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నికల అధికారి కె.వి సత్యనారాయణ, సహ ఎన్నికల అధికారి, రాష్ట్ర సంఘం కోశాధికారి, ఎస్‌కె సుభాని, ఎన్నికల పరిశీలకులు, గుంటూరు జిల్లా అధ్యక్షులు జి. సురేష్ అధ్యక్షతన ఈ ఎన్నికల ప్రక్రియ జరిగింది. ఈ ఎన్నికల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పని చేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులందరూ కలిసి నూతనంగా జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు కె. రమణయ్య మాట్లాడుతూ వ్యవసాయ విస్తరణ అధికారులకు ప్రధాన సమస్యలు అయిన పదోన్నతలు, 12,18,24, 30 సంవత్సరాలు అందరూ ప్రభుత్వ ఉద్యోగులు పొందుతున్న ఆటోమేటిక్ అడ్వాన్స్ స్కీం (ఏఏఎస్) ఇంక్రీమెంట్స్, రైతులకు సలహాలు, సూచనలు, రైతుల సమస్యల సాధనకు కృషి చేస్తానని తెలిపారు. నూతన జిల్లా కమిటీకి ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

**జిల్లా నూతన కమిటీ వీరే....**

జిల్లా అధ్యక్షునిగా కె. రవణయ్య, జిల్లా కార్యదర్శిగా జీ. శివగంగా ప్రసాద్, జిల్లా కోశాధికారిగా ఎం. మహీధర్ బాబు,నూతన కార్యవర్గ సభ్యులుగా అసోసియేషన్ ప్రెసిడెంట్ జీ. వెంకట స్వామి, ఆర్గనైజేషన్ సెక్రటరీ కె.వి సుబ్బారెడ్డి, పబ్లిసిటీ సెక్రటరీ ఎస్. వెంకట్రావు, వైస్ ప్రెసిడెంట్, కె. విజయ సారధిరావు, వైస్ ప్రెసిడెంట్-2 సిహెచ్.ఎన్ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ జీ. కోటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ - 2 టి. షబాన, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్‌కె షారుక్, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు-2 ఎం. హేమంత్ కుమార్‌లను నియమించారు. రాష్ట్ర సంఘం సభ్యులు టి. శ్రీనివాసరావు, ఎం.గోపికృష్ణ నూతనకార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

## ప్రముఖ యోగా గురువు శేషారెడ్డి సతీమణి జన్మదిన వేడుకలు

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రముఖ యోగా గురువైన శేషారెడ్డి సతీమణి అంజమ్మ జన్మదిన వేడుకలు శనివారం అద్దంకి పట్టణంలోని న్యూ స్టేట్ బ్యాంక్ కాలనీ నందుగల తమ నివాసంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా యోగా శిష్యులందరూ కలిసి అంజిమ్మచే కేక్ కట్ చేయించారు. నూతన వస్త్రాలు శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి మనిషి తోటి వారికి శాతనైనంత సహాయం చేయటం తమ కనీస బాధ్యతగా పరిగణించాలని అప్పుడే అందరూ ప్రతి రోజు సంతోషంగా ఉంటారని అన్నారు. మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ ప్రతి పురుషుడి విజయం వెనుక ఒక స్త్రీమూర్తి సహకారం ఉంటుందన్న పదానికి అంజమ్మ నిదర్శనం అని అన్నారు. గత 20 సంవత్సరాలుగా శేషారెడ్డి దంపతులు చేస్తున్న యోగా సేవలను చుండూరి మురళి సుధాకర్ కొనియాడారు. అందరికీ ఆరోగ్యం ఆనందంతో కూడిన జీవితాన్ని ఇవ్వడంలో శేషారెడ్డి దంపతులు చూపిన సహకారాన్ని మరవలేమని వేదా ఫార్మసీ కళాశాల డాక్టర్ సుధాకర్ అన్నారు. అనంతరం శేషారెడ్డి కుమారుడు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి మిలటరీ లో ఉన్నప్పుడు తమను పెంచడంలో చూపిన మమకారాన్ని మరియు బాధ్యతని జీవితాంతం మరవలేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి రమేష్, ఆలూరు వెంకట్రావు, మంగమూరి సుబ్బారావు, గార్లపాటి ఆదినారాయణ, శేషారావు, మారుతి, రమేష్, అంజిబాబు, తదితరులున్నారు.

## నేడు చింతపూడులో టిడిపి ఆత్మీయ సమావేశం

**- మండల టిడిపి అధ్యక్షుడు వెంగయ్య**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని చింతపూడు పంచాయితీలో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం జరుగునని సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని మండలంలోని టిడిపి నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తరలి రావాలని టిడిపి మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**- ఎమ్మెల్యే కోన రఘుపతి**



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికలలో బాపట్ల నుంచి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించడంతోపాటు సీఎం జగన్మోహన్ రెడ్డిని రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే కోన రఘుపతి పిలుపునిచ్చారు. శనివారం పెద్దింటమ్మ కళ్యాణ మండపంలో మండల స్థాయి బూత్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ సర్వేలలో 68% ఓటర్ల అభిమానంతో తను ముందంజలో ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు జరగటానికి మళ్లీ జగన్ ముఖ్య మంత్రి కావాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన విజయం మనదేనని పార్టీ శ్రేణులను కోన రఘుపతి ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ యారం వనజ ,మార్కెట్ కమిటీ చైర్మన్ డి.సీతారా మిరెడ్డి, మండల కన్వీనర్ యల్లవుల ఏడుకొండలు పాల్గొన్నారు.

## ఉమ్మారెడ్డి వెంకటరమణ గెలుపు కోసం కృషి చేస్తాం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: గుంటూరు వై యస్ ఆర్ సి పి ఎంపీ అభ్యర్థి గా నియమింపబడ్డ ఉమ్మారెడ్డి వెంకట రమణ కు అభినందనలు తెలుపుతూ,ఆయన తండ్రి మాజీ కేంద్ర మంత్రి,వై యస్ ఆర్ సిపి ఎమ్మెల్సీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు ను సన్మానించి అభినందనలు తెలియజేసిన బాపట్ల వైసిపి నాయకులు అల్లం గోపి, కృష్ణ, రామి రెడ్డి, హరి, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు,ప్రముఖ న్యాయవాది రమేష్ రెడ్డి, శ్రీనివాసరావు లు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాపట్ల వాసి కి వైసిపి అధినేత ఇచ్చిన మాట ను నిలబెట్టుకునే క్రమంలో గుంటూరు పార్లమెంట్ సీటు కేటాయించడం హర్షించదగిన విషయమన్నారు.రమణ గెలుపు కోసం కృషి చేస్తామని హామీనిచ్చారు.

## రైతాంగాన్ని మోసగించిన కేంద్ర ప్రభుత్వం

**◆16న జరుగు గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయండి**

**◆ప్రజా సంఘాల సమావేశంలో మౌలాలి పిలుపు**



పామూరు, మేజర్‌న్యూస్: ఢిల్లీలో రైతాంగం చేసిన ఉద్యమానికి దిగివచ్చిన కేంద్ర ప్రభుత్వం లిఖిత పూర్వకంగా హామీలు వెదజల్లి ఇచ్చిన వాటిని అమలు చేయకుండా రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం మోసగించిందని బికేయంయు జిల్లా అధ్యక్షులు సయ్యద్ మౌలాలి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధాలను నిరసిస్తూ ఈ నెల 16న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం సిపిఐ కార్యాలయంలో ప్రజా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలాలి మాట్లాడుతూ మతతత్వ విధానాలతో దేశ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్, సిఐటియు నాయకులు కొమ్మలపాటి మాల్యాద్రి, అల్లాబక్షు, మహాదేవయ్య, ఏఐటీయూసీ నాయకులు వజ్రాల సుబ్బారావు, వెంకట్ రెడ్డి, నరసింహారావు, పేరం రఘునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కొరకు చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: వైసిపి ప్రభుత్వం అవలంబించిన నిరంకుశ తత్వానికి ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో వెలక్క పోయిందని తెలుగు దేశం పార్టీ సీని యర్ నాయకులు స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ అన్నారు.శనివారం శాసనస భ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదే శాలు మేర కు రేపల్లె రూరల్ మండలం పేటేరు లో బాబు స్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ ప్రోగ్రాం తెలుగుదేశం జనసేన పార్టీలు సంయుక్తంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న మన భవిష్యత్తు బాగుపడా లన్న వచ్చే 2024 ఎలక్షన్స్ రాష్ట్ర లో చంద్ర బాబు ని రేపల్లె లో అనగాని సత్యప్ర సాద్ ను గెలిపించుకుందాం అని ప్రతి ఇంటింటికి వెళ్లి కరపత్రా లు అందచేశారు. జనసేన పార్టీ రేపల్లె పట్టణ అధ్య క్షులు రాసంశెట్టి మహేష్ మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏ నిరంకుశ ప్రభుత్వానికి సమర గీతం పాడేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. రానున్న ఎన్నికలలో జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని మహేష్ కోరారు. నిరుద్యోగులను జగన్ రెడ్డి నట్టేట ముంచారని జాబ్ క్యాలెండర్లు ప్రకటిస్తామని కల్లబొల్లి మాటలతో ఆల యాపన చేస్తున్నారని ఎన్నికల సమీ పిస్తున్న వేళ తూతూ మంత్రంగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు.ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరరావు ,జి.వి.నాగేశ్వర రావు, దేవగిరి శంకర్ , చందోలు ప్రసాద్ వడ్డివారిపాలెం సర్పంచ్ వడ్డీ లక్ష్మాజి, తెలుగుదేశం - జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి మోసపు మాటలు నమ్మవద్దు రామాంజనేయులు



రేపల్లె, మేజర్‌న్యూస్: అధికారం కోసం ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మోసపు మాటలు చెప్పి మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నారని అలాంటి మాటలను ఎవరు నమ్మవద్దు అని రేపల్లె మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు ఆరోపించారు శనివారం రేపల్లె రూరల్ మండలం బొబ్బర్లంక గ్రామంలో బాబు స్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం భాగంగా గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు సాగునీరు అందించలేని దుర్భరమైన ప్రభుత్వాన్ని జగన్ రెడ్డి నడుపుతున్నారని గతంలో ఎప్పుడు కూడా రెండవ పంటకు సకాలంలో సాగునీరు అందించే వారిని జగన్ రెడ్డి రైతుల ప్రభుత్వాలు చెప్పుకుంటూ రైతులను నట్టేట ముంచారని ఆరోపించారు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు నేటి వరకు కూడా ఎక్స్‌గ్రేషియా అందించకపోవడం అసుమత ప్రభుత్వానికి నిదర్శనం అన్నారు. ప్రతి గ్రామంలో తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో వేసిన సిసి రోడ్లు తప్ప ఒక్క రోడ్డు కూడా నూతనంగా నిర్మిం చలేదని ఇలాంటి అస్మార్థ ప్రభుత్వాన్ని సాగనంపటానికి అందరి ముందుకు రావాలని జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకులు అనగాని శివప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరరావు ,రాష్ట్ర టిడిపి బీసీ సెల్ కా"కార్యదర్శి కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు,జనసేన మండల పార్టీ అధ్యక్షుడు రేపల్లె జానకీరామయ్య,క్లస్టర్ ఇన్చార్జ్ కుదరవల్లి వెంకటేశ్వరరావు,సజ్జా చాణక్య వర్మ, గ్రామ పార్టీ అద్యక్ష,కార్యదర్శిలు సజ్జా వెంకటరమణ, నలిగిల సాల్మన్ రాజు,వీరమాచినేని నాని,కనగాల బాపయ,గడ్డిపాటి రవి బాబు, రాగిపాటి శ్రీదర్,రేపల్లె మండల టిడిపి యువత అద్యక్షుడు కమతం శివ,కర్రి శ్రీనివాసరావు, మన్నెం శ్రీను, లంకె గోపిరాజు, వెనిగళ్ళ శివ సుబ్రహ్మణ్యం తెలుగు దేశం,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి: బాపట్ల జిల్లా ఎస్పీ




బాపట్ల, మేజర్‌న్యూస్: నో యాక్సిడెంట్ డే లో భాగంగా ట్రాఫిక్ ఉల్లంఘనదారులచే రోడ్డు భద్రత నిబంధనలు విధిగా పాటించేలా అవగాహన కల్పిస్తున్న బాపట్ల జిల్లా పోలీసులు. బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది ఫిబ్రవరి 10న శనివారం నో యాక్సిడెంట్ డే కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల గురించి ప్రజలకి అవగాహన కల్పించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ముఖ్యమైన కూడళ్లు, బ్లాక్ స్పాట్స్/యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాల వద్ద ఇసుకతో నింపిన డ్రమ్స్ కు రేడియం స్టిక్కర్లు అతికించి జిగ్ జాగ్ లలో ఏర్పాటు చేయించారు. ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనల పై అవగాహన కల్పించారు, ఓవర్ లోడ్ తో వాహనాలు నడపరాదని హెచ్చరించారు. సరుకు రవాణా వాహనాలలో ప్రజలను రవాణా చేసే వాహనదారులపై తీవ్రమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాహన చోదకులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించాలన్నారు. తప్పనిసరిగా ప్రామాణికం కలిగిన హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, పరిమిత వేగంతో వాహనాలను నడపాలని సూచించారు.

# తహశీల్దారు కొనసాగింపుపై విస్తృత చర్చలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల తహశీల్దార్ బదిలీలపై మండల ప్రజల్లో విస్తృతచర్చ జరుగుతూ పలు అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మండల తహశీల్దారుగా పనిచేయుచున్న షేక్ నాగుల్ మీరాను బదిలీ చేయగా మండల నూతన తహశీల్దారుగా నెల్లూరుజిల్లా సీతారామపురం మండలంలో పనిచేస్తున్న యంవికె సుధాకరరావును నియమించగా సోమవారం భాద్యతలు చేపట్టారు. భాద్యతలు చేపట్టిన తరువాత రెండవరోజు మంగళవారం తిరిగి తహశీల్దారుగా గతంలో పనిచేసిన నాగుల్ మీరాను తహశీల్దారుగా కొనసాగిస్తూ అధికారులు ఆదేశాలు ఇవ్వడం వెనుక అసలు మర్మమేమిటని మండల ప్రజలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. ఎన్నికల నియమాల ప్రకారం మూడు సంవత్సరాలు పనిచేస్తున్న అధికారులను మరొకజిల్లాకు మూడుసంవత్సరాల లోపు పనిచేస్తున్న వారిని జిల్లాలో మరొక మండలానికి బదిలీ చేయాలని ఆదేశాలు ఉండగా అధికారులు అవేమీ పట్టించుకోకుండా మండలంలో కొందరు నాయకుల ఒత్తిడికి ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ నాగుల్ మీరాను కొనసాగింపుపై మండల ప్రజలు అనుమానాలు వ్యక్తంచేస్తూ చర్చించుకుంటున్నారు. తహశీల్దారుగా సుధాకరరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసి విధుల్లో చేరిన రెండవరోజు బదిలీ చేయడం గత తహశీల్దారును కోసాగించడంపై అనుమానాలు నెలకొన్నాయి. ఇదిలా ఉండగా గతంలో పలువురు నాయకులు భూఅక్రమాలు రెవెన్యూ కుంభకోణాలు అక్రమంగా భూముల కంప్యూటరీకరణ ఇతర రెవెన్యూ పనులకు ప్రస్తుత తహశీల్దార్ నాగుల్ మీరా, రెవెన్యూ అధికారులు ఉపయోగపడతారని కొందరు నాయకులు పైరవీలు చేసి అధికారుల మీద ఒత్తిడి తీసుకువచ్చి కొనసాగిస్తున్నారు.ఉన్నతాధికారులు ప్రత్యేకదృష్టి పెట్టాలని ప్రభుత్వ పంచాయితీ స్థలాలు భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## నేడు వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పట్టి పొలంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఆదివారం వాసవి మాత దేవాలయంలో జరుగుతుందని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన కమిటీ సభ్యులు శనివారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 7:30 గంటలకు దేవస్థానం వద్ద నుండి మహిళలు కన్యాలచే ఊరేగింపులతో బిందు తీర్థం,గం 8:30 కు వాసవి మాత మూలవిరాట్ కు పంచామృతాలతో అభిషేకం,గం10:30 కు అమ్మవారికి102 మంది మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు శ్రీ పద్మావతి శ్రీనివాస భజన మండలి ఆర్గనైజర్లు తూనుగుంట్ల చాముండేశ్వరి,కోట సంధ్యారాణి ల ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి పారాయణ,వాసవి అమ్మవారి పాటలు ఆలపించబడతాయన్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## మెగా డీఎస్సీని నిర్వహించాలి

**- ఎస్టీయు కౌన్సిల్ సమావేశంలో నేతలు**




పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ని నిర్వహించాలని ఎస్టీయు నాయకులు తెలిపారు. శనివారం పట్టణంలోని వివేక జూనియర్ కళాశాలలో ఎస్టీయు మండల కౌన్సిల్ సమావేశం వై.రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఎస్టీయు నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్రెంటిస్ విధానంను తక్షణమే ఉపసంహరించుకోవాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వై.హరనాథ్ రెడ్డి, కార్యదర్శి జి.మల్లికార్జున, మహిళా కార్యదర్శి ఎన్.నీరజ, గౌరవ అధ్యక్షులు వి.జయరామిరెడ్డి, ఆర్థిక కార్యదర్శి లక్ష్మిరెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా కౌన్సిల్ సభ్యులు బైరెడ్డి వెంగళరెడ్డి, వై. రామచంద్రారెడ్డి, సుజాత, ఖాదర్ బాషా, వెంకటేశ్వర రెడ్డి నరసింహారెడ్డి, రవీంద్రబాబు, మల్యాద్రి, జనార్ధన రావు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఆదేశాలు బేఖాతర్

- యదేచ్ఛగా భూఆక్రమణలు
- పంచాయితీ ప్రభుత్వ స్థలాలలో కబ్జాదారుల పాగా
- మౌనపాత్ర వహిస్తున్న రెవెన్యూ అధికారులు
- పశువులబీడు కాపాడాలని సర్పంచ్ వినతి





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణానికి సమీపంలోగల పంచాయితీ ప్రభుత్వ పశువుల బీడుభూములకు సంభందించి హైకోర్టు మధ్యంతర ఆదేశాలు ఇచ్చినా కొందరు ఆక్రమణ దారులు రెవెన్యూ సిబ్బంది కనుసన్నల్లో యదేచ్ఛగా ప్రభుత్వ పంచాయితీ పశువులబీడు స్థలాలను ఆక్రమించుకుని పాకలు వేస్తున్నారని ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సిఎస్ పురం సర్పంచ్ శ్రీరాంపద్మావతి స్థానిక తహశీల్దార్ షేక్ నాగుల్ మీరాకు హైకోర్టు మధ్యంతర ఆదేశాలు నకలుతో వినతిపత్రం అందజేశారు. సిఎస్ పురం పంచాయితీ పరిధిలో సిఎస్ పురం రెవెన్యూ, దర్శి తిమ్మక్కపల్లి, రంగనాయునిపల్లె రెవెన్యూ గ్రామాలకు సంభంధించిన కొన్నిసర్వేనెంబర్లల స్థలాలలో ఎటువంటి నిర్మాణాలు కార్యకలాపాలు చేపట్టరాదని ఎవరైనా కోర్టుఆదేశాలను అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకోవాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయానికి కోర్టు ఆదేశాలు ఇచ్చినా కొందరు ఆక్రమణదారులు హైకోర్టు ఆదేశాలు లెక్కచేయకుండా రెవెన్యూ అధికారుల కనుసన్నల్లో గత కొన్నిరోజులుగా కొందరు నాయకుల మాటలువిని పలువురు భూమిని ఆక్రమించుకుని చదునుచేసి చిన్నపాకలు నిర్మిస్తున్నారని వెంటనే హైకోర్టు ఆదేశాల మేరకు ఆక్రమణదారుల నుండి పంచాయితీ ప్రభుత్వ పశువుల బీడుభూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని స్థానిక తహశీల్దార్ షేక్ నాగుల్ మీరాకు సర్పంచ్ గ్రామస్థులతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈవిషయంపై స్థానిక తహశీల్దార్ శనివారం సర్పంచ్ శ్రీరాంపద్మావతి, ఉపసర్పంచ్ పి.నరసయ్య గ్రామస్థులతో కలిసి పంచాయితీ పశువుల బీడుస్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఎవరైనా పంచాయితీ ప్రభుత్వ పశువుల బీడుభూములను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించి ఆక్రమణదారులు నిర్మించిన పాకలను తొలగింపజేశారు.

## టీడీపీ-జనసేన ప్రభుత్వంతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ



నగరం, మేజర్ న్యూస్ : టీడీపీ - జనసేన ప్రభుత్వంతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ అని నగరం మాజీ ఎంపీపీ విచారపు వీరయ్య, టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మునాఫ్ అన్నారు.శనివారం నగరం మండలం లోని సిరిపూడి గ్రామంలో ఎమ్మెల్యే అనగానీ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలపై ప్రజలకు వివరించారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న మన భవిష్యత్తు బాగుపడాలన్న వచ్చే 2024 ఎలక్షన్స్ లో రాష్ట్రంలో చంద్రబాబుని రేపల్లెలో అనగాని ని గెలిపించుకుందాం అని పిలుపునిచ్చారు.తెలుగుదేశం - జనసేన పార్టీల ప్రభుత్వంతోనే ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని విచారపు వీరయ్య, మునాఫ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు, మాజీ సర్పంచ్ చలమయ్య, శ్రీహరి, పూర్ణ, గోపి, వీరాఘవయ్య, క్రాంతి, చంద్రబాబు, నాగర్జున, టీడీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వశక్తిపై నిలబడడం అభినందనీయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఏదో చేసింది అని ఎదురు చూడకుండా యువత తమ స్వశక్తిపై నిలబడడం అభినందనీయమని మాజీ జడ్పీటీసీ గుంపుల కన్నయ్య అన్నారు.కర్లపాలెం బాపట్ల రోడ్డులో నూతనంగా ఎస్ ఆర్ ఎలక్ట్రానిక్స్ షాపును గుంపుల కన్నయ్య, వైసీపీ పార్టీ బాపట్ల పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, జి.క్రాంతి కుమార్ లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్నయ్య మాట్లాడుతూ కర్లపాలెం ప్రజానీకానికి ఎలక్ట్రానిక్స్ వస్తువులు 500 నుంచి నాణ్యమైన, ఐటమ్స్ అందుబాటులోకి తెచ్చిన మిక్కిలి శ్యాంసన్ అభినందనీయులన్నారు.ఈ కార్యక్రమంలో చింతల కిషోర్, చార్వాకా ,బెజ్జం వెంకటేశ్వర్లు, బాషా ( ఎమ్మెల్యే) తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్ఆర్ ఏవీఎస్ కాలేజ్ ఫేర్వెల్ ఫంక్షన్



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని మాటూరు రామారావు ఏవీఎస్ జూనియర్ కళాశాల నందు ఘనంగా ఫేర్వెల్ ఫంక్షన్ నిర్వహించారు. మాటూరు రామారావు ఆదర్శ విద్యా సమితి కళాశాల కరస్పాండెంట్ మాటూరు తాండవ కృష్ణమూర్తి ఆధ్వ ర్యంలో శనివారం ఫేర్వెల్ ఫంక్షన్ ను ఘనంగా నిర్వహి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1981 లో స్థాపించబడిన కళాశాల నాటినుండి నేటి వరకు ఎంతో మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించిందని,ప్రతి ఒక్కరికి విద్యను అందించాలని దృక్పథంతోనే కళాశాలను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ భూపతి రమేష్ బాబు అధ్యక్షత వహించగా విద్యార్థులు కోలాహలంగా ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.హేమదుర్గ,మనస్వి లచే నిర్వహించిన కూచిపూడి నృత్య కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలి చింది.ఈ సందర్భంగా జూనియర్ విద్యార్థులు, సీనియర్ విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల బృందం,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 12న ఇరిగినేని తిరుపతి నాయుడు వర్ధంతి



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఇరిగినేని తిరుపతి నాయుడు 7వ వర్ధంతి 12న నిర్వహిస్తున్నట్లు తిరుపతి నాయుడు కుటుంబ సభ్యులు తెలిపారు. బొట్లగూడూరు, మోపాడు గ్రామంలో వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమానికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరుతున్నారన్నారు. నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఇరిగినేని అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఇరిగినేని తిరుపతినాయుడు వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## త్రాగునీటి ఫిల్టర్ బెడ్ కు మరమ్మతులు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం పంచాయతీ లోని ఫిల్టర్ బావికి మరమ్మతులను పంచాయతీ అధికారులు చేపట్టారు. గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి ఆదేశాలతో తారకరామారావు నగర్ లోని త్రాగునీటి ఫిల్టర్ బెడ్ కు మరమ్మత్తు పనులను కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు కూలీలతో చేయిస్తున్నారు.

## నేడు అనంతవరంలో ఇంటిగ్రేడ్ నూతన సచివాలయం ప్రారంభం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అనంతవరం గ్రామంలో ఆదివారం రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండేపి నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త ఆది మూలపు సురేష్ చేతుల మీదుగా ఇంటిగ్రేడ్ నూతన సచివాలయం ప్రారంభించనున్నట్లు అనంతవరం గ్రామ సర్పంచ్ ఉప్పలపాటి శ్రీనివాసరాజు తెలిపారు. అనంతవరం పంచాయతీ పరిధిలోని తేటపురం, తాళ్లపాలెం, పసుపుదురు, కేసుపాలెం గ్రామాలతోపాటు మండలంలోని వెలగపూడి గ్రామానికి అనంతవరం గ్రామంలో గ్రామం ముఖద్వారం నా విశాలమైన ప్రదేశంలో ప్రభుత్వ శాఖలు ఒకే చోట ఉండేలాగా ఇంటిగ్రేడ్ నూతన సచివాలయం నిర్మించి నట్లు ఆయన తెలిపారు. సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొంటారని సర్పంచ్ శ్రీనివాసరాజు తెలిపారు. అనంతవరంలో ఇంటిగ్రేడ్ నూతన సచివాలయం ప్రారంభం అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు మండలంలోని సూరారెడ్డిపాలెం గ్రామంలో పలు ప్రారంభ ఉత్సవాలలో మంత్రి ఆది మూలపు సురేష్ పాల్గొననున్నారు.

## డీప్ బోరును ప్రారంభించిన సర్పంచ్ చిత్తూరి హారిక



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని తిమ్మాపురం గ్రామంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక శనివారం డీప్ బోరును ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్తూరు హారిక మాట్లాడుతూ గ్రామంలో నీటి సమస్య ఎక్కువ ఉండడంతో పంచాయతీ నిధులతో రెండున్నర లక్ష రూపాయలతో బోరు వేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు గుమ్మా యల్లేష్, మండల ఉపాధ్యక్షులు దర్శనం నాగయ్య, వార్డు సభ్యులు పుల్లారావు, మార్క్, మాజీ సర్పంచ్ బొగ్గరపు రమేష్, మాజీ ఎంపీటీసీ పల్ల మల్లికార్జునరావు వైఎస్ఆర్సిపి నాయకులు. సాని కొమ్ము రామ కొండయ్య, ఈరిశెట్టి కాశయ్య, ఎం.రమణయ్య, ఎం.రాములు, మిరియాల సుబ్బారావు, మిరియాల నారాయణ, డి.వెంకటసుబ్బయ్య, ఎం.నాగూర్ మీరా, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందచేత

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని చిన్న గుడిపాడు గ్రామానికి చెందిన ఒంటేరు గంగాభవానికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కును ఎర్రగొండపాలెం వైసిపి ఇన్చార్జి తాటిపర్తి చంద్ర శేఖర్ శనివారం నాడు అందజేశారు. ఈ చెక్కును త్రిపురాంతకంలోని ఆసరా కార్యక్రమం లో జరిగిన సమావేశం నందు బాధితురాలి కుటుంబ సభ్యులకు24 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ చెక్కు పంపిణీ కార్యక్రమంలో చిన్నగుడుపాడు సర్పంచ్ వల్లభనేని పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మట్టిఖర్చులకు 4 వేలు సాయం



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలంలోని పాత కర్లపాలెం లో భవన నిర్మాణ కార్మికుడు షేక్ సుభాని అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. కర్లపాలెం మండలములోని తాపీ వర్కర్స్ యూనియన్ మట్టి ఖర్చులు కింద 4000 రూపాయలు నగదును శనివారం భవన నిర్మాణ కార్మికులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్టు కాసుల రెడ్డి , షేక్ కరీముల్లా , పఠాన్ జలీల్ ఖాన్ ,బాబు ,భాష పాల్గొన్నారు.

## నేడు రేణిమడుగుకు ఉగ్ర రాక

పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నేడు రేణిమడుగుకు రానున్నారు. కంబాలదిన్నె పంచాయతీ లోని రేణిమడుగు గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు వైసీపీ వీడి తెలుగుదేశం పార్టీలో డాక్టర్ ఉగ్ర సమక్షంలో టిడిపి తీర్థం తీసుకోనున్నారని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు తెలిపారు.

## ఆర్య వైశ్యులతో కృష్ణమోహన్ రెడ్డి సమావేశం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద శనివారం ఆర్యవైశ్యులతో గిద్దలూరు వైసిపి ఇన్‌ఛార్జ్ కుందూరు నాగార్జున రెడ్డి సోదరుడు కుందూరు కృష్ణమోహన్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులతో కాసేపు కృష్ణమోహన్ రెడ్డి ముచ్చటించారు. ఆర్యవైశ్యులందరం కుందూరు నాగార్జున వెంటే ఉంటామని ఆర్యవైశ్యులు కృష్ణమోహన్ రెడ్డికి మాటిచ్చారు. అనంతరం కుందూరు కృష్ణమోహన్ రెడ్డిని ఆర్యవైశ్యులు శాలువా పూల మాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## మండల సింగిల్ విండో నూతన అధ్యక్షుడిగా రామిరెడ్డి నియామకం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల సింగిల్ విండో అధ్యక్షుడిగా ఎక్కంటి రామిరెడ్డిని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి ఎంపిక చేసాడు. గతంలో సింగిల్ విండో అధ్యక్షుడిగా కొనసాగిన



కుందూరు సత్యనారాయణ రెడ్డి పదవి కాలం పూర్తి కావడంతో మరలా కొత్త నియామకం ఏర్పాటు చేయడం జరిగినది. డైరెక్టర్లుగా వెన్న పెద్ద సత్యనారాయణ రెడ్డి, పోటు గురువయ్యలను కమిటీ సభ్యులుగా ఆయన నియమించడం జరిగింది. దీంతో పార్టీ వర్గాలందరూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి వైయస్సార్ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు సూరెడ్డి రామ సుబ్బారెడ్డిలతోపాటు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్ర్రాలను పరిశీలించిన సిఐ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పోలింగ్ కేంద్రాలను దర్శి సిఐ షమివుల్లా శనివారం పరిశీలించారు. మండలంలోని పోలవరంలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం ముండ్లమూరు పోలీస్ స్టేషన్ సందర్శించారు. సమస్యాత్మక, తీవ్ర సమస్యత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. మండలంలో ఎన్నికల సమయంలో ఎటువంటి గొడవలకు పాల్పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకట కృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సై నాగేశ్వరరావును కలిసిన మురళీకృష్ణ

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలానికి చెందిన వైకాపా నాయకులు సోమేపల్లి మురళీకృష్ణ ఆధ్వర్యంలోని వైకాపా కార్యకర్తలు శనివారం ఎస్సై




నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సహకారంతో మండలంలో శాంతి భద్రతలో కాపాడుతానని ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పులిచెర్ల కోటయ్య, సచివాలయం 4 కన్వీనర్ వెంకట్, పలువురు వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిద్దలూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్‌కు దరఖాస్తు చేసిన పగడాల రంగస్వామి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్టు పరిశీలించమని పగడాల రంగస్వామి గిద్దలూరు నియోజకవర్గ ఇన్చార్జి ఏపిసిసి జనరల్ సెక్రెటరీ డాక్టర్ కెవిపి రామచంద్ర రావుని కలిసి గత 35 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ విద్యార్థి దశ నుండి అనేకమైన కాంగ్రెస్ పార్టీ సేవలు అందించినానని గిద్దలూరు ఎమ్మెల్యే టికెట్ పరిశీలించామని కోరారు.

# జగన్ రెడ్డి అరాచకాలపై లోకేష్ పూరించిన నాదమే శంఖారావం

## ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్



అద్దంకి, మేజర్ న్యూస్: జగన్మోహన్ రెడ్డి వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజల పడుతున్న అనేక బాధలు, సరైన భద్రత లేక మహిళలు, ఉపాధి ఉద్యోగాలు లేక యువత పడుతున్న బాధలు, రైతులు ఎదుర్కొంటున్న కష్టాలు, ఇతర వర్గాలపై సాగిస్తున్న దారుణాలకు గట్టిగా సమాధానం చెప్పేలా అన్ని వర్గాలకు అండగా నిలిచేలా యువ నాయకుడు నారా లోకేష్ పూరించే నాదమే శంఖారావం అని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. యువగలం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించిన నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టిడిపి శంఖారావం అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టారని రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమంలో నారా లోకేష్ ను పార్టీ యంత్రాంగానికి మరింత చేరువ చేస్తుందని ప్రజలు నేతలు కార్యకర్తలతో ఆయన స్వయంగా సమావేశమై వారి అభిప్రాయాలు ఆలోచనలు పంచుకుంటారని తెలిపారు. 40 నుంచి 50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటించనున్నారని రోజుకు మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుందని అన్నారు. 11 నుంచి లోకేష్ చేపట్టబోయే శంఖారావం ద్వారా బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇప్పటికే ప్రజల్లోకి తీసుకెళ్లిన అంశాలతో పాటు ప్రధానంగా సూపర్ సిక్స్ పేరుతో చంద్రబాబు పర్యటించిన ఆరు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికి చేరువవుతారు. ఇప్పటికే యువగలం ద్వారా వైకాపా నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజులపాటు 3132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి జగన్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు నారా లోకేష్ భరోసా ఇచ్చారని తెలిపారు. నారా లోకేష్ శంఖారావం కార్యక్రమంలో టిడిపి జనసేన ప్రభుత్వం ఏర్పడ్డాక చేపట్టబోయే కార్యక్రమాలతో పాటు నేతలు కార్యకర్తలకు పార్టీ ఏ విధంగా అండగా ఉంటుందో కూడా తెలపడం జరుగుతుందన్నారు. శంఖారావం సభలను టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని లోకేష్ ను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున





చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండలంలోని తొర్రగుడిపాడు, పి.నాయుడుపాలెం, బండ్లమూడి, పల్లామల్లి గ్రామాలల్లో నూతన సచివాలయ భవనాల ప్రారంబోత్సవాన్ని రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున, జిలా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చేతుల మీదగా ప్రారంభించారు. తొర్రగుడిపాడు గ్రామంలో ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, సర్పంచ్ యద్దనపూడి అంజనీదేవి, వైఎస్సార్‌పార్టీ శ్రేణులు రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకు మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ బూచేపల్లి కుటుంబం



ప్రోత్సాహించి తనకు ఎంపిపి పదవినిచ్చారని, బూచేపల్లి కుటుంబానికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు..

ముఖ్యఅతిధిగా హాజరైన రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల మానిపెస్టోను నూరు శాతం అమలు చేశారని, జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పాలన నూటికి నూరు శాతం అందించారన్నారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. చంద్రబాబు ఇచ్చిన మాట ఒక్కటి కూడా అమలు చేయలేదని విమర్శించారు. అదే జగనన్న నాలుగున్నరేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి చూడలేని కబోదులు టిడిపి నాయకులని ఎద్దేవా చేశారు. తండ్రి కన్నా మిన్నగా జగన్ పరిపాలిస్తున్నారన్నారు. నా వల్ల మీ కుంటుబానికి సహాయ జరిగితేనే ఓటు వేయండి అని ముఖ్యమంత్రి చెబుతున్నారని, దమ్ము, ధైర్యం ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డేన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ వైఎస్సార్ సీపికి అండగా నిలిచి సంతనూతలపాడు నియోజకవర్గంలో తన గెలుపునకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ అభివృద్ధికి మారుపేరుగా ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు ప్రజాసేవకు అంకితమైన వ్యక్తి అని బూచేపల్లి వెంకాయమ్మ కొనియాడారు. బడుగ, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. సంక్షేమ పథకాలు అమలు మళ్లీ అమలు కావాలంటే ఖచ్చితంగా ముఖ్యమంత్రిగా వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలన్నారు.

### - వెండి కిరిటాలతో మంత్రి నాగార్జున, జెడ్పీ చెర్మన్ బూచేపల్లికి ఘనసన్మానం...

తొర్రగుడిపాడు గ్రామంలో సచివాలయ నూతన భవన ప్రారంబోత్సవానికి హాజరైన ముఖ్యఅతిదిలు రాష్ట్ర మంత్రి మేరగ నాగార్జున, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మకు ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు వారి కుటుంబ సభ్యుల చేతుల మీదగా వెండి కీరాటాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సచివాలయ భవన నిర్మాణానికి స్థల దాత ఎంపిపి యద్దనపూడి



శ్రీనివాసరావు తల్లి యద్దనపూడి భారతిని రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చేతుల మీదగా ఘనంగా సన్మానించారు.

# జగన్ రెడ్డి అరాచకాలపై లోకేశ్ పూరించిన నాధమే శంఖారావం




## - మాజీ ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పూరించిన నాధమే శంఖారావం అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారని చెప్పారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా శంఖారావం లో భాగంగా రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటించనున్నారని తెలిపారు. శంఖారావం ద్వారా బాబు హామీ - భవిష్యత్తుకు హామీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ చేరువవుతారని చెప్పారు. వైఎస్సార్సీపీ నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర యువగళం పాదయాత్ర చేశారని పేర్కొన్నారు. శంఖారావం పార్టీ కార్యకర్తలు నారా లోకేష్ వైపు మరింత చేరువయ్యేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు నేరుగా నారా లోకేష్తో తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, షేక్ ఫిరోజ్, రాచమళ్ళ శ్రీనివాసులురెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, కాసుల శ్రీరాములు యాదవ్, బుల్లా బాలబాబు, అహ్మద్, ఆచాల రవి, పెన్నా వెంకటేశ్వర్లు, గుడిపాటి ఖాదర్, ములే బ్రహ్మారెడ్డి, రిజ్వాన్, మణికంఠ, ఏనుగు శ్రీనివాసులు, నంబుల కొండయ్య, సుభాని, చెన్నయ్య, ఇలియజ్, మున్న, హజరత్, కె.ష్రఫ్, అంజి, కరణం అరుణ, వాజీదా, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి తర్లుపాడు మండలంలో సుమారు రెండు కోట్ల 93 లక్షల 54 వేల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను శనివారం ప్రారంభించారు. మండల కేంద్రమైన తర్లుపాడులో 43 లక్షల 60 వేల రూపాయలతో నిర్మించిన సచివాలయాన్ని, 23 లక్షల 94 వేల రూపాయలతో నిర్మించిన ఆర్‌బికే కేంద్రాన్ని, నాబార్డ్ నిధులతో 54 లక్షలతో ఎస్సీ పాలెంలో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్‌ను, సీఎం ఎఫ్ నిధుల ద్వారా పది లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను, ఎంపీ ల్యాండ్, 15 లక్షలతో ఎస్సీ పాలెంలో వేసిన సిసి రోడ్డును, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధుల ద్వారా 20 లక్షలతో నాయుడు పల్లెలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును, 40 లక్షల రూపాయల వ్యయంతో స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఏర్పాటుచేసిన సీసీ రోడ్డును, మండలంలోని మీర్జా పేట గ్రామంలో 43 లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని, 23 లక్షల 80 వేలతో నిర్మించిన ఆర్‌బికే కేంద్రాన్ని, 20 లక్షల 60 వేలతో నిర్మించిన హెల్త్ సెంటర్‌ను



మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు శరవేగంగా అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరలా మంచి మెజార్టీలతో ఎమ్మెల్యేలను గెలిపించి ముఖ్యమంత్రిని చేయాలని ప్రతి ఒక్కరికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, మండల సీనియర్ నాయకుడు సూరెడ్డి రామసుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ పల్లె పోగు వరాలు, గ్రామ ఉపసర్పంచ్ వెన్న సత్యనారాయణ రెడ్డి, మండల వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, మండల జేసీఎస్ కన్వీనర్ కలువ రామాంజనేయరెడ్డి, మండల సింగిల్ విండో అధ్యక్షుడు కుందూరు సత్యనారా యణ రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు దూదేకుల పెద్ద మస్తాన్, మండల కో ఆప్షన్ సభ్యు డు ఎస్కే అక్బర్ వల్లి, ఎంపిటీసీలు వి.అంకమ్మ, మండల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు వై.రామిరెడ్డి, నడికట్టు భాస్కర్ రెడ్డి, మంద కొండారెడ్డి, దేవి రెడ్డి రమేష్ రెడ్డి, శేషయ్య, వి.బాలయ్య, బి.అంకయ్య, ఎబినేజర్, ప్రభాకర్, గ్రామ సర్పంచులు జనమాల, జాన్ రత్నం, టి.రమణారెడ్డి, కాశయ్య, కే.చెన్నకేశవులు, రమణయ్య, గంట వెంకటరెడ్డి, దాసయ్య, పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపిలో 15 కుటుంబాలు చేరిక



కనిగిరి, మేజర్‌న్యూస్: టీడీపి గెలుపుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపి ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని పాతూరుకు చెందిన 15 కుటుంబాలు వైసిపి ని వీడి టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి పాలనలో అరాచకాలు అక్రమాలు తప్పా అభివృద్ధి జరిగింది సూన్యమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపి అధికారంలోకి రాక పోతే రాష్ట్రం అప్పుల ఊబిలో కురుకొనిపోయి రాష్ట్రం దివాళా తీస్తుందని చెప్పారు. టీడీపితోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటింటికి కుళాయి, ట్రిపుల్ ఐటీ, నిమ్స్, వెలిగొండ ప్రాజెక్టు, రైల్వే నిర్మాణం పనులు పూర్తి చేయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో చీర్ల నాగార్జున యాదవ్, చింతం బాలకృష్ణ యాదవ్, చింతం కిరణ్ కుమార్ యాదవ్, చీర్ల హరికృష్ణ యాదవ్, పాశం వెంకటరావు యాదవ్, చెన్నుబోయిన దీన్ దయాళ్ యాదవ్, పాశం నాగేంద్ర యాదవ్, ముడియం శివ యాదవ్, షేక్ నాయబ్, దిబ్బమడుగు భరత్ కుమార్ యాదవ్, పటాన్ ఖాదర్ ఖాన్, మస్తాన్, దగ్గు సాయిరాం, నూకల భార్గవ్, దుగ్గిలి పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఎన్నారై నెప్పల జన్మదిన వేడుకలు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మద్దిరాలపాడు గ్రామానికి చెందిన నెప్పల సుబ్బారాయుడు శారద చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఎన్నారై నెప్పల సుబ్బారాయుడు 70వ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మద్దిరాలపాడులోని నెప్పల ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన సుబ్బారాయుడు జన్మదిన వేడుకల్లో ఆయన సోదరులు నెప్పల కృష్ణమూర్తి ,ప్రభుదాసు, శ్రీకాంత్ జన్మదిన కేకును కట్ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు ఉప్పుటూరి రాజశేఖర్, ముప్పవరపు వెంకట్రావు, తాళ్లూరి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు నైపుణ్యాలు వెలిగి తీసేందుకే బాలోత్సవం

ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలు వెలికి తీసేందుకే బాలోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ విటపు బాలసుబ్రమణ్యం అన్నారు. శనివారం పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన బాలోత్సవం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మోజు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ పిల్లలు ఆనందంగా స్వేచ్ఛగా స్వతంత్రంగా మాట్లాడే విధంగా ఉన్నప్పుడే నిజమైన జ్ఞానాన్ని పొందుతాడు అన్నారు. పితల్లలకు ఇష్టమైన నైపుణ్యాన్ని వెలికి తీయాలన్నారు. పిల్లలపై నమ్మకంతో ఇష్టంతో ఇలాంటి కార్యక్రమాలు చేయాలని సూచించారు. రాబోయే సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా బాలోత్సవం నిర్వహిస్తామన్నారు. సభాధ్యక్షుడు కే శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రథమ పిల్లల పండుగకు సుమారు నాలుగువేల మంది విద్యార్థులు పాల్గొని దాదాపు 47 విభాగాలలో పోటీల్లో పాల్గొన్నారు. వీరికి 40 మంది జడ్జిలుగా వ్యవహరించారు జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఈ బాలోత్సవంకు నాలుగున్నర లక్షల రూపాయలు విరాళం ఇచ్చిందన్నారు. ప్రతిపా కాలేజ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు భోజన వసతి కల్పించారు అన్నారు. రెండు రోజుల్లో నిర్వహించిన ఈ బాలోత్సవం కార్యక్రమానికి స్వచ్ఛందంగా వాలంటీర్లు



పనిచేయడం జరిగిందన్నారు. 23 ఈవెంట్లలో 40 విభాగాలలో పోటీలు నిర్వహించారు. చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏడవ తరగతి విద్యార్థినీలు సెల్ఫోన్ వినియోగం వల్ల కలిగే నష్టాలుపై పది నిమిషాలలో లఘు నాటక ప్రదర్శన చేశారు. దీనిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అదే విధంగా 10వ తరగతి విద్యార్థి పి. వెంకట ప్రసాద్ సెల్ ఫోన్ పై సీనియర్ విభాగంలో కార్టూన్ ప్రదర్శన చేశాడు దీనికి ప్రథమ స్థానం సాధించాడు జూనియర్ డ్రాయింగ్ విభాగంలో ఏడవ తరగతి విద్యార్థిని ఎస్కే అశ్వియునిమ ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. గత వారం రోజులుగా



పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు సాంస్కృతి విభాగం లఘు నాటకం ప్రదర్శనలో శిక్షణ ఇచ్చిన తెలుగు ఉపాధ్యాయురాలు కె. నాగలక్ష్మి, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు ఎం. సుబ్బారావు, డ్రాయింగ్ టీచర్ శైలజలను ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక, జన విజ్ఞాన వేదిక నాయకులు ఏవి పుల్లారావు, అమరావతి బాలోత్సవం అధ్యక్ష కార్యదర్శులు డివి రాజు, యు రామరాజు, ఆనంద్ గ్రానైట్స్ అధినేత కోదండపాణి, తదితరులు పాల్గొన్నారు.

# భూగోళశాస్త్రం

## APPSC, TSPSC
### గ్రూప్-1, 2, జె.ఎల్., డి.ఎల్., నెట్, స్లెట్

**1. క్రింది వానిని పరిశీలింపుము**
**ప్రతిపాదన (ఎ) - శుక్రగ్రహం మీద జీవి నివసించి ఉండడం అసాధ్యము.**
**కారణం (ఆర్) - శుక్రుని వాతావారణం అంతా దాదాపు కార్బన్ డై ఆక్సైడ్ వాయువుచే నిండి ఉంది.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.

**2. క్రింది వాటిని సరియైనవి గుర్తించండి?**
1. బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం ఎ. జార్జ్ లైమిట్రి
2. నిహారిక పరికల్పన సిద్ధాంతం బి. లిటిన్‌టన్
3. గ్రహకాల పరికల్పన సిద్ధాంతం సి. టిసి చాంబర్లీన్
4. ద్వి నక్షత్ర పరికల్పన సిద్ధాంతం డి. లాప్లేస్
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-ఎ, 2-డి, 3-సి, 4-బి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-ఎ, 2-సి, 3-బి, 4-డి

**3. హేలీ అనే తోకచుక్క ఎన్ని సం.లకు కనిపిస్తుంది?**
1. 56 సం.లు 2. 66 సం.లు
3. 76 సం.లు. 4. 86 సం.లు.

**4. క్రింది వానిని జతపరుచుము**
1. గాడ్ ఆఫ్ ది స్కై ఎ. గురుడు
2. గాడ్ ఆఫ్ అగ్రికల్చర్ బి. అంగారకుడు
3. గాడ్ ఆఫ్ వార్ సి. శని
4. రూలర్ ఆఫ్ గాడ్ & హెవెన్ డి. వరుణుడు
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
3. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
4. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

**5. శుక్రగ్రహం గురించి సరైన అంశాలను గుర్తించుము.**
ఎ. దీనిని ఉదయతార, సంధ్యతార అని పిలుస్తారు.
బి. పరిభ్రమణ కాలం కన్నా భ్రమణ కాలం ఎక్కువగా ఉన్న గ్రహం
సి. ఉపగ్రహాలు లేనటువంటి గ్రహం
డి. యుద్ధ దేవునిగా పేర్కొంటారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి, డి

**6. అత్యంత ప్రకాశవంతమైన నక్షత్రం ఏది?**
1. సిరియస్-ఎ 2. బెటిల్ గ్లిక్స్
3. ప్రాక్సిమా సెంటారియా 4. యాకుట్స్

**7. క్రింది వాటిని పరిశీలింపుము**
**ప్రతిపాదన(ఎ)-చంద్రునియొక్క ఒకవైపు ఉన్న ప్రాంతం మాత్రమే ఎల్లప్పుడు భూమికి ఎదురుగా ఉంటుంది.**
**కారణం(ఆర్) - చంద్రుని భ్రమణం, పరిభ్రమణ కాలాలు సమానంగా ఉంటాయి.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.

**8. క్రింది వాటిని జతపరుచుము**
1. సముద్రానికి దేవత ఎ. యముడు
2. స్వర్గానికి దేవత బి. శని
3. వ్యవసాయంకు దేవత సి. గురుడు
4. మరణానికి దేవత డి. వరుణుడు
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-ఎ, 2-సి, 3-బి, 4-డి
3. 1-డి, 2-బి, 3-ఎ, 4-సి
4. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ

**9. శనిగ్రహం గూర్చి సరికాని అంశం ఏది?**
1. సుందరమైన వలయాలు గల గ్రహం
2. అత్యల్ప సాంద్రత గల గ్రహం
3. దీనినే రూలర్ ఆఫ్ గాడ్&హెవెన్ అని అంటారు.
4. ఆరెంజ్ వర్ణంలో ఉంటుంది.

**10. క్రింది ప్రవచనాలను పరిశీలించి సరియైన దానిని గుర్తించండి.**
ఎ.నక్షత్రాలలో అధికశాతంలో ఉన్న వాయువు హైడ్రోజన్
బి. నక్షత్రాలకు జన్మస్థలాలుగా నిహారికలు
సి.నక్షత్రంలోని పదార్థం అంతరించిపోవడాన్నే బ్లాక్‌హోల్ అంటారు.
డి. అతి ప్రకాశవంతమైన నక్షత్రం - డాగ్ స్టార్
1. ఎ,బి,సి మరియు డి 2. ఎ,బి,సి
3. ఎ మరియు సి 4. బి మరియు సి

**11. ఉపగ్రహాలు లేని గ్రహాలను గుర్తించుము.**
1. బుధుడు - గురుడు 2. బుధుడు - శుక్రుడు
3. శుక్రుడు - గురుడు 4. కుజుడు - బుధుడు

**12. విశ్వంను అధ్యయనం చేయు శాస్త్రం**
ఎ. అస్ట్రానమి బి. కాస్మాలజి
సి. ఓరాలజి డి. ఏవియేషన్
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. పైవేవీ కాదు

**13. క్రింది వాటిని జతపరుచుము**
1. కాంతి సంవత్సరము ఎ. 250 మిలియన్ సం.
2. కాస్మిక్ సంవత్సరము బి. 149.5 మి.కి.మీ.
3. పార్సెక్ సి. 9.3×1012 కి.మీ.
4. ఆస్ట్రనామికల్ యూనిట్ డి. 3.26 కాంతి సంవత్సరాలు
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-సి, 2-ఎ, 3-డి, 4-బి

**14. క్రింది వాటిని పరిశీలింపుము**
**ప్రతిపాదన (ఎ) - శని గ్రహంను అందమైన గ్రహంగా పేర్కొంటారు.**
**కారణం (ఆర్) - శనిగ్రహం చుట్టూ దుమ్ము, ధూళి రేణువులతో కూడిన 3 అందమైన వలయాలు అలంకరణ వస్తువులు వలె ఏర్పడి ఉన్నాయి.**
1.(ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2.(ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3.(ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.
4.(ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.

**15. ఆస్టరాయిడ్స్‌కి, తోకచుక్కలకి మధ్యగల తేడాలకు సంబంధించి క్రింది ప్రవచనాలను పరిశీలింపుము.**
**ఎ.ఆస్టరాయిడ్స్ అనేవి శిలామయమైన ఉల్కాపాతాలు కాగా, తోకచుక్కలు అనేవి శిలామయమైన మరియు లోహాలతో కూడిన ఘనస్థితిలోని వాయు పదార్థాలు.**
**బి.తోకచుక్కలు అనేవి మెరుస్తున్న తోక లాంటి భాగాన్ని కలిగి ఉండగా, ఆస్టరాయిడ్స్ ఇలాంటి నిర్మాణాలు కలిగి ఉండవు.**
**సి.ఆస్టరాయిడ్స్ గురు, అంగారక గ్రహాల మధ్య సూర్యునిచుట్టూ పరిభ్రమించే, తోకచుక్కలు సూర్యుని చుట్టూ దీర్ఘ వృత్తాకార కక్ష్యలో పరిభ్రమించేవి.**
**డి.అతిచిన్న ఆస్టరాయిడ్ హెర్మీ, ప్రధానమైన తోకచుక్క హేలీ**
పైన తెలిపిన వాటిలో నిజమైన దానిని గుర్తింపుము.
1. ఎ మరియి బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**16. క్రింది వాటిని జతపరుచుము**
**గ్రహాలు మారుపేర్లు**
1. వరుణుడు ఎ. గతి తప్పిన గ్రహము
2. ఇంద్రుడు బి. నిర్జాణుప్య గ్రహము
3. గురుడు సి. గ్యాస్ జెయింట్
4. బుధుడు 4. అపోలో
1, 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**17. క్రింది వానిలో సరికాని అంశంను గుర్తించండి.**
1. అత్యధిక ఆత్మభ్రమణ కాలం గల గ్రహం - శుక్రుడు
2. అత్యల్ప పరిభ్రమణ కాలం గల గ్రహం- యురేనస్
3. భ్రమణ, పరిభ్రమణ కాలాలు దాదాపు సమానంగా గల గ్రహం - బుధుడు
4. అత్యల్ప సాంద్రత గల గ్రహం - శని

**18. భూమికి అతి సమీపంలో ఉన్న రెండవ నక్షత్రం**
1. ప్రాక్సిమా సెంటారియా 2. బెటిల్ గ్లిక్స్
3. సూర్యుడు 4. సిరియస్-ఎ




## విశ్వం - సౌరకుటుంబం

**19. క్రింది వాటిని పరిశీలింపుము**
**ప్రతిపాదన (ఎ) - అంగారకుడి గ్రహాన్ని డస్ట్ ప్లానెట్ అని పిలుస్తారు.**
**కారణం (ఆర్) - గ్రహంపై తరచు అగ్ని పర్వత విస్ఫోటనాలు సంభవించడం వలన**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
3. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.

**20. భూమికి సంబంధించి సరియైన ప్రవచనాలను గుర్తించండి.**
ఎ. ఇది అత్యంత సాంద్రత గల గ్రహం (5.5 గ్రా/సిసి)
బి. భూమి వయస్సు దాదాపు 4.5 బిలియన్ సం.లు.
సి. భూగోళ సగటు ఉష్ణోగ్రతలు 14.5 సెంటీగ్రేడ్
డి. భూమి యొక్క కక్ష్య పొడవు 965 మి.కి.మీ.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ, బి, సి, డి

**21. క్రింది వాటిని జతపరుచుము**
1. వాయు పరికల్పన సిద్ధాంతము ఎ.ఆట్టోమాన్ & స్మిడ్
2. తరంగ పరికల్పన సిద్ధాంతము బి. హెూయల్
3. సూపర్‌నోవా సిద్ధాంతము సి. జోన్స్ & జెఫ్రిన్
4. ఉల్కాపాత సిద్ధాంతము డి. ఇమాన్యుల్ కాంట్
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

**22. శుక్రగ్రహం గురించి సరైన అంశాలను గుర్తించండి.**
ఎ. దీనినే ఉదయతార, సంధ్యాతార అని పిలుస్తారు.
బి. గ్రీకులు అందమైన దేవతగా పరిగణిస్తారు.
సి. దీనిని వేగుచుక్క అని పిలుస్తారు
డి. భూమి యొక్క కవల అని పిలుస్తారు.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**23. గ్రహాల రాజు అని ఈ క్రింది వాటిలో ఏ గ్రహాన్ని అంటారు?**
1. గురుడు 2. శుక్రుడు 3. భూమి 4. అంగారకుడు

**24. క్రింది వానిలో సరికాని జత ఏది?**
1. శనిగ్రహం - టైటాన్ 2. అంగారకుడు - చరాన్
3. గురుగ్రహం - గనిమెడ
4. వరుణుడు-మిరిండా

**25. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - సూర్యుని కాంతి మండలం వద్ద ఉష్ణోగ్రత 60000 సెం.గ్రే. ఉంటుంది.
కారణం (ఆర్) - ఈ భాగంలో ఉన్న నల్లటి కాంతిహీనమైన మచ్చలను సూర్యాంకాలు అంటారు.
1. (ఎ) నిజమైనది (ఆర్) నిజమైనది కాదు.
2. (ఎ) నిజమైనది కాదు, (ఆర్) నిజమైనది.
3. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవి. (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
4. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.

**26. క్రింది వానిలో వేటిని అతిథి నక్షత్రాలు అంటారు?**
1. తోకచుక్కలు 2. నిహారికలు
3. ఆస్టరాయిడ్స్ 4. ఉల్కలు

**27. క్రింది వాటిని జతపరుచుము**
గ్రహాలు కనుగొన్న శాస్త్రవేత్త
1. శని ఎ. గెలీలియో
2. వరుణుడు బి. విలియం హెర్షల్
3. ఇంద్రుడు సి. జోహాన్ గాల్
4. ప్లూటో డి. క్లయిడ్ టామ్ బాగ్
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-బి, 3-ఎ, 4-డి
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**28 సౌరకుటుంబంలో పరిమాణం రీత్యా గ్రహాల అవరోహణ క్రమంను గుర్తించండి.**
1. గురుడు, బుధుడు, శని, యురేనస్
2. జూపిటర్, శని, యురేనస్, నెప్ట్యూన్
3. గురుడు, యురేనస్, శని, నెప్ట్యూన్
4. జూపిటర్, యురేనస్, నెప్ట్యూన్, శని

**29. ఈ క్రిందం వాటిలో సరియైన జతకానిది ఏది?**
1. రెడ్ ప్లానెట్ - అంగారకుడు
2. స్టార్ ప్లానెట్ - గురుడు
3. రింగ్డ్ ప్లానెట్ - వరుణుడు
4. గోల్డెన్ ప్లానెట్ - శని

**30. క్రింది ప్రవచనాలలో సరైన అంశాలను గుర్తించండి.**
ఎ. భూకేంద్రక సిద్ధాంతంను క్రీ.శ. 140లో టాలమీ అనే శాస్త్రవేత్త కనుగొన్నారు.
బి. సూర్యకేంద్రక సిద్ధాంతం క్రీ.శ. 1543లో నికోలస్ కోపర్నికస్ ప్రతిపాదించాడు.
సి. విశ్వంలో అతిపెద్ద గెలాక్సీ హైడ్రా
డి. విశ్వం 97% శూన్య ప్రదేశాలచే నిండి ఉంది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
సి. ఎ,బి మరియు సి డి. ఎ,బి,సి,డి

**జవాబులు :**
1)1, 2)2, 3)3, 4)4, 5)3, 6)1, 7)2, 8)4, 9)3, 10)1, 11)2, 12)1, 13)4, 14)1, 15)4, 16)3, 17)2, 18)1, 19)2, 20)4, 21)3, 22)4, 23)1, 24)2, 25)3, 26)4, 27)1, 28)2, 29)3, 30)4



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# మహిళా సాధికారత వైసిపి ప్రభుత్వ లక్ష్యం





కనిగిరి, మేజర్‌న్యూస్: భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేసి మహిళలకు పెద్దపీట వేసి చరిత్ర సృష్టించారని వైసీపి ఇంచార్జి దద్దాల నారాయణ అన్నారు. వైయస్సార్ ఆసరా నాల్గవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి వైసీపి ఇంచార్జి దద్దాల నారాయణ మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన హామీలను నవరత్నాల ద్వారా నూటికి 99 శాతం జగనన్న అమలు చేసారని చెప్పారు. పొదుపు సంఘాల మహిళలకు సుమారు 25వేల కోట్ల పైచిలుకు బకాయిలను నాలుగు విడతలుగా రద్దు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెడుతూ నేడు నాలుగో విడత డబ్బు జమ చేయడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగానే కనిగిరి మండలం, పట్టణానికి సుమారు పదమూడు కోట్ల రూపాయలు మీ ఖాతాలో రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి జమ చేస్తున్నారని తెలిపారు.వచ్చే ఎన్నికల్లో మహిళలందరూ జగనన్నకు అండగా నిలవాలని కోరారు. ముందుగా సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పీడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి,జడ్పిటిసిలు గుంటక తిరుపతిరెడ్డి,మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, కటికల వెంకటరత్నం, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్ రెడ్డి, ఎస్.మోహన్రెడ్డి, కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ అరాచకాలపై లోకేష్ శంఖారావం

చీరాల, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి చేస్తున్న అరాచకాలపై తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం పూరించారని నియోజకవర్గ ఇంచార్జి ఎంఎం కొండయ్య అన్నారు. ఒక ప్రకటనలో శనివారం ఎంఎం కొండయ్య వివరిస్తూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించిన నియోజక వర్గాలలో శంఖారావంతో పర్యటించి జగన్‌రెడ్డి ప్రభుత్వ ధౌర్జన్యాలపై ప్రజలకు అవగాహన పరుస్తున్నారని అన్నారు. నిరుద్యోగంతో చదువుకున్న యువతీ, యువకులు ఇబ్బందులు పడుతున్నారన, రోజు రోజుకు ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయని, రాష్ట్ర ప్రజలను జగన్ రెడ్డి భారీ నుంచి కాపాడటానికి టిడిపి శంఖా రావం అనే కీలక ప్రచారానికి నారా లోకేష్ శ్రీకారం చుట్టారని తెలిపారు. వైసీపీ నేతల అవినీతి, అన్యాయాలను ఎండగెడుతూ 220 రోజుల పాటు 3132కిలో మీటర్ల పాద యాత్ర చేసి, నారా లోకేష్ రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించారని గుర్తు చేశారు.



## వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

చీరాల, మేజర్ న్యూస్: వాహనాలు పడిపే ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తప్పని సరిగా పాటించాలని ఆర్టీసీ డీఎం శ్యామలా కుమారి సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా శనివారం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేసి, పట్టణంలో అవగాహన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం శ్యామలా కుమారి మాట్లాడుతూ వాహనదారులు ఇటీవల ఇష్టం వచ్చినట్లుగా వాహనాలను నడుపుతున్నారని, అతి వేగం ప్రమాధకరమని సూచించారు. రోడ్డు ప్రమాధాలలో ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరమవుతాయని సూచించారు. ఖచ్చితమైన నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమాధాలు జరగవని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల్లో ప్రతిభ చాటితే ఉన్నత భవిష్యత్తు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: విద్యార్థులు విద్యతో పాటు క్రీఢల్లోనూ ప్రతిభను కనబర్చితే ఉన్నత భవిషత్తుకు చేరుకోవచ్చని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి  అమృతపాణి అన్నారు. స్థానిక భాష్యం స్కూల్లో




శనివారం జోనల్ స్పోర్ట్స్ మీటింగ్‌కు రెండో పట్టణ సీఐ సోమశేఖర్, ఎంఈవో సుబ్రమణ్వేశ్వరరావుతో పాటు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ వరికూటి అమృతపాణి మాట్లాడుతూ క్రీఢలు శరీర ధారుఢ్యానికి ఎంతో అవసరమని, దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒకటో పట్టణ ఎస్సై అరుణజ్యోతి, మున్సిపల్ కౌన్సిలర్ మించాల సాంబశివరావు, ప్రముఖ పిల్లల వైద్యులు, భాష్యం స్కూల్ యాజ మాన్యం, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన చర్చిని ప్రారంభించిన జడ్పిటీసి, ఎంపిపి

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని చినఇర్లపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన బాప్టిస్ట్ చర్చిని జడ్పిటీసి సభ్యులు మడతల కస్తూరిరెడ్డి, యంపిపి దంతులూరి ప్రకాశంలు ప్రారంభించారు. ఈ సంధ ర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. చర్చి పెద్దలు ఎంపిపి, జడ్పిటీసి, ప్రజా ప్రతినిధులను సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎల్.తిరుపతిరెడ్డి, మాజీ ఎంపిటిసి వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, సర్పంచ్ బాబు, మూలే గోపాల్ రెడ్డి, కటికల వెంకటరత్నం, పిల్లి లక్ష్మి నారాయణరెడ్డి, మహేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



## మానసిక ఎదుగుదలకు క్రీడలు దోహదం




చీరాల, మేజర్ న్యూస్: విద్యార్థుల మానసిక ఎదుగుదలకు క్రీఢలు దోహద పడతాయనిజిల్లా పవర్ లిఫ్టింగ్ అండ్ టెన్నిస్ క్వాయిడ్ అసోసియేషన్ ఛైర్మన్ తాడివలస దేవరాజు అన్నారు. స్థానిక ఆల్టస్ ఇంటర్నేషనల్ స్కూల్లో శనివారం యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించగా తాడివలస దేవరాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తాడివలస దేవరాజు మాట్లాడుతూ క్రీఢలు మానవ జీవితంలో భాగం కావాలని, తల్లిదండ్రులు పిల్లల పట్ల మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజునాథ్, పీటీలు మమత, శ్రీకాంత్, ఏవో పాలేటి విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సేవా సమితి సేవలు ఆదర్శనీయం

చీరాల, మేజర్‌న్యూస్: నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సేవా కార్యక్రమాలు పలు సంస్థలకు ఆదర్శనీయం కావాలని కౌన్సిలర్ గోలి జగదీష్ అన్నారు. నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం పేదల కోసం నిర్వహించిన అల్పాహార పంపిణీ కార్యక్రమానికి గోలి జగదీష్ ముఖ్య అతిధిగా హాజర య్యాడు. ముందుగా నేతాజీ సేవా సమితి సభ్యులతో కలిసి గోలి జగదీష్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గోలి జగదీష్ మాట్లాడుతూ అనేక మంది వ్యక్తులతో కలిసి స్వచ్ఛంధంగా సేవకు ముందుకు రావడం అభినందనీయమని ప్రశంసిచారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు చుండూరి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి పవని భానుచంద్రమూర్తి మాస్టారు, గంగవరపు ప్రసాద్, సంకా చంద్రమౌళి, వెంకటేశ్వరరావు, గురు వరప్రసాద్, కనపర్తి రామారావు, సురేష్ తదితర నేతాజీ సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.



## బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా శాసనాల సరోజిని నియామకం

### - హర్షం వ్యక్తం చేసిన బిజెపి శ్రేణులు

మార్కాపురం, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా శాసనాల సరోజినిని నియమిస్తూ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ఆమెకి మార్కాపురం నియోజకవర్గ, జిల్లాలోని పలు నియోజకవర్గాల సంబంధించిన బిజెపి శ్రేణులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. జనసంఘ్ నాటినుండి పార్టీ కోసం రాష్ట్రస్థాయిలో అనేక పదవుల్లో పనిచేసిన ఆమె నియోజకవర్గంలో జిల్లాలో, రాష్ట్ర స్థాయిలో  పార్టీ వెన్నంటే ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. గతంలో మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలిగా, బిజెపి జిల్లా కార్యదర్శిగా, మహిళా మొర్చ రాష్ట్ర కార్యదర్శిగా, ఉపాధ్యక్షులుగా, నెల్లూరు జిల్లా ఇన్చార్జి, పార్లమెంట్ కన్వీనర్‌గా, అసెంబ్లీ ఇన్చార్జిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర కార్యవర్గ



సభ్యులుగా, ఆంధ్ర బిజెపిలో కార్యవర్గ సభ్యురాలిగా, టెలికాం సభ్యురాలిగా పలు జిల్లా రాష్ట్ర స్థాయి, నామినేటెడ్ భాద్యతలను ఆమె పనిచేశారు. పార్టీ ఆమె చేసిన సేవలను గుర్తించి జాతీయ కౌన్సిల్ సభ్యురాలిగా ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రకాశంలో మార్కాపురం నియోజకవర్గ నుంచి జాతీయస్థాయిలో పార్టీకి ఎన్నికవ్వడం సంతోషదాయకమని ఈ సందర్భంగా ఆమెను దుశాల్వా మరియు పూలమాలలతో శుభాకాంక్షలు తెలియజేశారు. శాసనాల సరోజిని మాట్లాడుతూ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక చేసిన రాష్ట్ర పార్టీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.  పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని, పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పైడిమర్రి రామచంద్ర, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు కేవి రమణారావు, జీవి సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ పీవీ కృష్ణారావు, కో కన్వీనర్ దేవిశెట్టి శేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కడియం రామయ్య, బీజేవైఎం  ఐటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జీవి రెడ్డి, పెద్దారవీడు మండల అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పొట్టి సుబ్బారావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బొచ్చు మల్లారెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మంచల బ్రహ్మేశ్వర ప్రసాద్, కో కన్వీనర్ గుమ్మా రాముడు, బాధ మనోహర్ పలువురు నియోజకవర్గ జిల్లా రాష్ట్రస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆసరా ఆర్థిక భరోసా

చీరాల రూరల్, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి పేదింటి మహిళ లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు వైయస్సార్ ఆసరా పథకాన్ని అందజేస్తున్నారని శాసన సభ్యుడు కరణం బలరాం మరియు నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్ లు గుర్తు చేశారు. మండలంలోని ఈపూరుపాలెం బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్‌లో శనివారం పొదుపు సంఘాల మహిళలకు వైయస్సార్ ఆసరా నాగుగో విడతలో భాగం గా చెక్కును కరణం బలరాం, వెంకటేష్‌భాబులు అందజేశారు. ఈ సందర్భంగా కరణం బలరాం, కరణం వెంకటేష్‌బాబులు



మాట్లాడుతూ మండల పరిధిలోని మొత్తం 1565 పొదుపు సంఘాలకు రూ.13కోట్ల 69లక్షల 79వేల 519 రూపాయిలు వారి వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహనరెడ్డి అధికారం చేపడతారని, మహిళలకు కూడా అనేక సంక్షేమ పదకాలు అందుబాటులోకి తెస్తారని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో జంజనం శ్రీనివాసరావు, గవిని శ్రీనివాసరావు, ఆసాది అంకాలరెడ్డి, మల్లెల లలితా రాజశేఖర్, బండారు శివపార్వతి, నల్లబోతుల రాజ్‌కుమార్, బుర్ల సాంబశివ రావు, బోయిన కేశవులు, బిట్రా శ్రీనివాసరావు, నాదెండ్ల కోటేశ్వరరావు, బుర్ల మురళబుకృష్ణ, పృధ్వి ధనుంజయ్, పర్వతనేని శ్రీనివాసరావు, ఎరిపిల్లి రమణ, శీలం వెంకటేశ్వరమ్మ, షేక్ మస్తాన్, పిట్లు పోలయ్య, మేడిపోయిన రత్నారెడ్డి, అక్కల శ్రీని వాసరెడ్గి, మచ్చ సువార్త, బక్క శివప్రసాద్‌రెడ్డి, పిక్కి నారాయణ, గుంటూరు వెంకట సుబ్బారావు, దివి జయరాం, గోలి నాగరాజు, కావూరి యాదాలరెడ్డి, దుడ్డు మార్క్, పిట్టు నాగిరెడ్డి, కోటి రవి, బక్క అద్దంకి రెడ్డి తదితర వైసీపీ నాయకులతో పాటు ఏపీఎం బూదాటి సుబ్బారావు, వీవోలు పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

దర్శి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలోని అద్దంకి రోడ్డులో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు శనివారం బహుజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తూర్పు విరాయపాలెం స్కూల్ ఉపాధ్యాయుడు ఇట్ల వెంకటేశ్వర్లు, ఇట్లా పిచ్చమ్మ జ్ఞాపకార్థం 70 మంది పదో తరగతి విద్యార్థులకు అట్టలు స్కేల్లు,పెన్నులు,పెన్సిళ్లు పంపిణీ చేశారు. దర్శికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తడాక్టర్ మునగా నరసింహారావు సహకారంతో పదివేల రూపాయల విలువ చేసే మెడికల్ కిట్లును అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల మాస్టర్ కెఇన్నయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బహుజన ఉద్యోగ సంఘం దర్శి నియోజకవర్గం నాయకుడు అట్లూరి రామారావు మాట్లాడుతూ భారత దేశ అభివృద్ధి నేటికీ త్యాగదనుల, త్యాగమూర్తుల, మేధావుల అయినటువంటి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ముఖ్య పాత్ర వహిస్తున్నదని ఆయన అన్నారు. విద్యార్థులు దేశభవిష్యత్తునుతీర్చిదిద్దే వారిగా అభివృద్ధి చెందాలని ఆయన ఉద్బోధించారు. పాఠశాల ప్రధానాచార్యులు సిహెచ్ మాధవరావు మాట్లాడుతూ బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ వంతుగానె కాకుండా ఉద్యోగులు కూడా విద్యార్థులకు సహకారాలు అందించడం గర్వకారణమన్నారు. ఏఐటీయూసీ



జిల్లా ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి విద్యలోరానిచ్చి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ దాసరి ఏలియా మునగ నరసింహారావు సహకారంతో మెడికల్ కిట్‌ను పాఠశాల ప్రిన్సిపాల్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాతైన ఇట్లా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన ఉద్యోగ సంఘం నాయకులు వి.లక్ష్మణ్ నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండా ప్రారంభిస్తే అడ్డుకుంటాం

### - ఆమ్ ఆద్మీ పార్టీ రిలే దీక్షలో అధ్యక్షులు వి.సుదర్శన్

మార్కాపురం, మేజర్‌న్యూస్: వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండా ప్రారంభిస్తే అడ్డుకుంటామని, ప్రాజెక్టు నిర్మాణంపై నిజం తెలపాలని అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్ హెచ్చరించారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదురు వెలుగొండ ప్రాజెక్టు సమస్యలను పరిష్కరించాలని, మార్కాపురం జిల్లాగా ప్రకటన చేయాలని కోరుతూ శనివారం రిలే దీక్ష జరిగింది. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి సరిపడా నిధులు మంజూరు చేయకుండా, నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చేయడానికి అవసరమయ్యే 1800 కోట్లు నిధులు ఇవ్వకుండా, ప్రాజెక్టు పూర్తయిందని మభ్యపెడుతూ ప్రారంభించి జాతికి అంకితం చేస్తామని కల్లబొల్లి మాటలతో కాలయాపన చేసే మీ కుటిల బుద్ధులు ఆపాలని కోరారు. కొందరి స్వార్థ రాజకీయాల వలన మార్కాపురం జిల్లా కాలేకపోయిందని, వెంటనే మార్కాపురం జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు అందె నాసారయ్య, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ చైర్మన్ కందుల రామిరెడ్డి, సిపిఐ (ఎం) నాయకులు గుమ్మా బాలనాగయ్య, ఉపాధ్యాయ సంఘ నాయకులు నల్లబోతుల శ్రీనివాసరావులు మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టుపై, జిల్లాలోని పశ్చిమ ప్రాంతంపై రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి లేదని అబద్ధపు వాగ్దానాలతో మోసపు మాటలతో మళ్లీ మోసం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోమని తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి కోసం నిర్వాసితుల పక్షాన కలిసి పోరాటం చేస్తామని పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే దీక్షకు సంఘీభావం ప్రకటించి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కొమ్ము నవీన్ కుమార్, యన్.రమణయ్య నిర్వాసితులు ఎన్.సూరి, జి.గురవయ్య, వై.మోషే, యల్.జాన్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.




# జానపదాలు - జ్ఞానపదాలు పుస్తకావిష్కరణ

అద్దంకి, మేజర్ న్యూస్: విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు విద్వాన్ జ్యోతి చంద్ర మౌళి రచించిన జానపదాలు జ్ఞాపకాలు పుస్తకావిష్కరణ కార్యక్రమం పట్టణంలోని గీతా మందిరము నందు జానపద కళా పీఠం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. యు దేవపాలన సమాధి దీక్షిత వహించిన ఈ కార్యక్రమానికి డాక్టర్ సిహెచ్ ఫణీంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా దేవపాలన మాట్లాడుతూ ప్రాచీన కలలు నేటి తరానికి తెలియకుండా పోతున్నాయన్నారు. ఇప్పటికే కొన్ని కలలు అంతరించిపోయాయని అన్నారు. సామాజిక విశ్లేషకులు సాహితీ విమర్శకులు అన్నమనేని వెంకట్రావు మాట్లాడుతూ అలనాటి కలల్ని, నాటి కలల పేర్లు, ఆ పదాలను నేటి యువత మరచిపోవటంతో పాటు ఆనందాన్ని కూడా కోల్పోవడంతో వినోదాన్ని కొత్త కోణంలో



చూస్తున్నారని అన్నారు. దీనివలన ఆనందాన్ని కోల్పోయి అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. అనంతరం జానపద కళాపీఠం, ఐక్యవేదిక, సృజన, జాషువా కళాపీఠం, దాస భారతీయ కళాక్షేత్రం, రోటరీ క్లబ్, ఎన్టీఆర్ కళాపరిషత్, అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ వంటి పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గ్రంథకర్త విద్వాన్ జ్యోతి చంద్రమౌళిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల లక్ష్మీ నారాయణ, దివాకర్ దత్తు, జీ వీరాంజనేయులు, జ్యోతి రమేష్ బాబు, చెన్నుపాటి రామాంజనేయులు, ధర్మవరపు శ్రావణ్ కుమార్, మన్నం త్రిమూర్తులు, చెన్నుపల్లి నాగేశ్వరావు, శ్రీమన్నారాయణ మూర్తి, కొమ్మాలపాటి బుజ్జి, రాధాకృష్ణ మూర్తి, చుండూరి వీరాంజనేయులు తదితరులు ఉన్నారు.

## జిల్లా రేషన్ డీలర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఆర్యవైశ్య భవన్ నందు ప్రకాశం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం అధ్యక్షులు దివి.లీలా మాధవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో డీలర్స్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. డీలర్స్ వ్యవస్థకు సమాంతరంగా ఎం.డి.యు వ్యవస్థ ఏర్పాటు, ఆహార భద్రత, పిడియస్ కంట్రోల్ ఆర్డర్ ప్రకారం నియమించిన డీలర్స్‌చే పంపిణీ చేయవలసి వుండగా చట్టానికి విరుద్ధంగా వున్న ఎం.డి.యు వ్యవస్థను రద్దుచేసి డీలర్స్ ద్వారా పంపిణీ చేపట్టాలి, డీలర్కు తెలంగాణాలో వున్న విధానం ప్రకారం గౌరవవేతనం, కమీషన్ విధానం అమలు చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రూ.7500లు, పట్టణ ప్రాంతంలో రూ.10వేలు వేతనంతో పాటు, క్వింటా బియ్యానికి రూ.150లు కమీషన్ ఇవ్వాలన్నారు. జి.ఓ నం. 5 గురించి గత ప్రభుత్వం ఇచ్చిన జీ.ఓ ప్రకారం భీమా సౌకర్యం, హెల్త్ కార్డు, సంక్షేమ నిధి ఏర్పాటు, చనిపోయిన డీలర్కు రూ.15వేలు మట్టి ఖర్చులు ఇవ్వలేదు. జి.ఓ నెం.5ను వెంటనే అమలు చేయాలి. జీ.ఓ నం.20 ప్రకారం డీలర్ను బ్యాంకు కరస్పాండెంట్‌గా నియమించి సామాజిక పెన్షన్లు డీలర్ల ద్వారా పంపిణీ చేయాలి. ఒక్కొక్క పెన్షన్కు రూ.10లు కమీషన్ ఇవ్వాలి. నూతన జిల్లా కమిటి ఏర్పాటు అధ్యక్షులు మోదుకూరి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉడుముల వెంకటేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కె.రాజమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్తా సుమన్, కార్యదర్శులు వెంకటాద్రి, ఖాజా మోహిద్దీన్, జాయింట్ సెక్రెటరీ సి.హెచ్.మల్లిఖార్జునరావు, కోశాధికారి సోమిశెట్టి శ్రీనివాసు ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని మండలాల డీలర్లు సభకు హాజరయినారు. పొదిలి రత్నం, చింపిరయ్య, వెంకటరెడ్డి, బాషా పొదిలి, పౌల్ దర్శి, సుబ్బారావు, రాజమోహన్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రాంబాబును కలిసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

పొదిలి,మేజర్‌న్యూస్ : పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు తాతా సత్యం (కాంట్రాక్టర్) ఆధ్వర్యంలో పలు వురు నాయకులు గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించారు. మార్కాపురం ఇన్‌చార్జ్‌గా నియమితులు అయినందులకు శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో కొత్తూరి శ్రీను, భూమా రమేష్ తదితరులు ఉన్నారు.



# పేదలకు దుప్పట్ల పంపిణీ

పొదిలి,మేజర్‌న్యూస్ : స్థానిక ఫెన్షనర్ల భవనంలో హబీబుల్లా బేగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వైసీపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ సంస్థ చైర్మన్ కరీముల్లా బేగ్ సేవలను కొనియాడారు. పేదలకు సేవలు అందించాలనే ఉద్దేశం అందరికీ ఉండాలని అన్నారు. అనంతరం దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మల్లిఖార్జునరావు, మానవత సంస్థ చైర్మన్ మువ్వల పార్ధ సారధి, ఫెన్షనర్ల సంఘం నాయకులు ఏ.బాదుల్లా, ఏ.వీరారెడ్డి, జిసీ సుబ్బారావు, షేక్.షబ్బీర్, బి.లక్ష్మయ్య తారావాణి, దానమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ బియ్యం వాహనం సీజ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా విజిలెన్సు, ఎన్ఫోర్స్మెంట్ ఎఎస్‌పి భవాని శ్రీహర్షకి అక్రమంగా రేషన్ బియ్యంను దర్శి మండలం నుండి పల్నాడు జిల్లా, వినుకొండకు తరలిస్తున్నారని రాబడిన సమాచారం మేరకు విజిలెన్సు, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దర్శి మండలం, కొత్తరెడ్డిపాలెం గ్రామ పోలేరమ్మ గుడి వద్ద ఎపి39టిడి9792 నెంబర్ గల టాటా ఇంట్రా వాహనంలో గల 81 గన్ని బస్తాలు మొత్తం 4,050 కేజీల రేషన్ బియ్యంను, వాహనంను సీజ్ చేశారు. అక్రమంగా రేషన్ బియ్యం వ్యాపారం చేస్తున్న వారిపై దర్శి పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగింది. ఈ తనిఖిలలో సివిల్ సప్లైస్ ఇడిటి అశోక్ కుమార్, విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ సిఐ రాఘవరావు, ఎస్సై నాగేశ్వర రావు, సిబ్బంది పాల్గొన్నారు.



## పివికి భారత రత్న ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేసిన బిజ్జం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దివంగత మాజీ ప్రధాని పివి నరసింహ రావుకు భారత రత్న పురస్కారం లభించడం పట్ల మండల వైకాపా కన్వీనర్ బిజ్జం సుబ్బారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పివికి భారత రత్న రావటం తెలుగు వారు గర్వ పడాల్సిన విషయం అని సుబ్బారెడ్డి అన్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీ నాయకులు ఆయన అడుగు జాడలలో నడవాలని, నరసింహ రావు మాదిరిగానే తెలుగు జాతి ఖ్యాతిని వ్యాప్తి చేయాలని కోరారు.



# బెల్లంకొండ విద్యార్థుల ప్రతిభ

పొదిలి,మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విజ్ విద్యా సంస్థలు ఈనెల 7,8,9 తేదీలలో క్విస్ ఫెస్ట్ 2024 పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో బిట్స్ విద్యా సంస్థల్లోని ఫార్మసీ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. కారమ్స్‌లో



కె.కిషోర్ ప్రదమ స్థానం పొందారు. పోస్టర్ ప్రజంటేషన్‌లో కళ్యాణి మరియు సుస్మిత ద్వితీయ స్థానం పొందారు. విజేతలకు కళాశాల యాజమాన్యం అధ్వర్యంలో బహుమతులు అందచేసి అభినందనలు తెలిపారు. అభినందించిన వారిలో బెల్లంకొండ విద్యా సంస్థల అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాస్, మేనేజింగ్ డైరెక్టర్ బెల్లంకొండ విజయలక్ష్మి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ నారపుశెట్టి నాయుడు, బిఈడీ కళాశాల ప్రిన్సిపల్ తోట శ్రీనివాసులు, అసోసియేట్ ప్రొఫెసర్ ఝాన్సీప్రియ, అధ్యాపకులు మెహ్రాజ్, కుమారి హమీద, దాసులయ్య, అబ్దుల్లా, ఎన్.దిబ్బారెడ్డి, సుబ్బారావు, రఫీ తదితరులు ఉన్నారు.

## నూతన ఎస్సైగా కోటయ్య

పొదిలి,మేజర్‌న్యూస్ : పొదిలి నూతన ఎస్సైగా జి.కోటయ్య శనివారం బాద్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న వెంకట సైదులు బదిలీపై వెళ్ళారు. ఒంగోలు విఆర్‌లో ఉన్న కోటయ్య బదిలీపై ఇక్కడ బాద్యతలు తీసుకున్నారు. కోటయ్యను పలువురు కలిసి పుష్ప గుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.



# జాబ్‌మేళాతో ఎందో మంది యువతియువకులకు ప్రయోజనం

**- ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి**

కందుకూరు, మేజర్‌న్యూస్: నిరుద్యోగులకు ఉపాధి లక్ష్యంగా నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపడానికి జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దీనిని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజి సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ కందుకూరు వంటి ప్రాంతంలో ఈ జాబ్ మేళా నిర్వహించడం సంతోషకరంగా అన్నారు.




కందుకూరు నియోజకవర్గం దినదిన అభివృద్ధి జరుగుతుంది రామాయపట్నం పోర్టు ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు మంచి అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. రామాయపట్నం పోర్టు దగ్గర 250 ఎకరాల స్థలములు ఇండోస్కోప్ కంపెనీ వారు మార్చి నెల నుండి స్టార్ట్ చేయడం జరుగుతుంది అందులో సుమారుగా పదివేల పైచిలుకు మంది నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశం కల్పించే శక్తి ఉందన్నారు. ఆ సంస్థలో ఇప్పటికే 750 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ట్రైనింగ్ ప్రోగ్రాం సెంటర్ కూడా స్టార్ట్ చేయడం జరుగుతుందన్నారు.

# ఎమ్మెల్యే దీక్ష చేస్తే ఆయకు వ్యతిరేకంగా దీక్ష చేస్తా

**- 139 బీసీ కులాలు జేఏసీ రాష్ట్ర ఛైర్మన్ మిరియం శ్రీనివాస్**



కందుకూరు,మేజర్‌న్యూస్: కందుకూరు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి దీక్ష చేస్తే శాసనసభ్యునికి వ్యతిరేకంగా తాను దీక్ష చేస్తా అని రామాయపట్నం పోర్టు సంబంధించి స్థానిక ప్రజల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని 139 బీసీ కులాలు జేఏసీ రాష్ట్ర ఛైర్మన్ మిరియం శ్రీనివాస్ ఒక ప్రకటనలో విమర్శించారు. పోర్టు నిర్మాణం కొరకు స్థలాలు భూములు ఇచ్చిన రైతులకు న్యాయం జరగాలని శ్రీనివాసులు అన్నారు. రామాయపట్నం బాధితులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయాలని చూస్తున్న శాసనసభ్యులు చర్యలను ఖండిస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి కందుకూరు నియోజకవర్గాన్ని బీసీల కేటాయిస్తున్నారని చెప్పిన సందర్భముగా ఓర్వలేని మహిధర్ రెడ్డి ఆగమేఘాల మీద రామాయపట్నం చేరుకొని దీక్ష చేస్తున్న బాధితులకు అండగా ఉంటానని ప్రకటించడం ద్వంద నీతి కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికిప్పుడే బాధితులకు న్యాయం చేయాలని ఒక్క రోజులోని ప్లేటు ఫిరాయించటం ఏమిటని ప్రశ్నించారు .కొత్త జిల్లాల ఏర్పాటు సందర్భంగా కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపినప్పుడు దీక్ష చేయలేదు. ఒక బీసీ అభ్యర్థికి కందుకూరి నియోజకవర్గాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబెడుతుందని తెలిసి ఎక్కడలేని ప్రేమతో దీక్షలకు మద్దతు అనడం ప్రజలందరూ గమనిస్తున్నారని శ్రీనివాసులు తెలిపారు. నియోజకవర్గంలో చాప కింద నీరు లాగా కోట్ల రూపాయల అవినీతి జరిగిందని అవినీతిపై విచారణ చేయాలన్నారు. ఎమ్మెల్యే దీక్షకు కూర్చున్న మరో గంటలో తాను ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా దీక్షలో పాల్గొంటానని శ్రీనివాస్ తెలిపారు.

# అంగన్వాడీల ఉద్యమం పోరాటాలకు స్ఫూర్తి

కనిగిరి, మేజర్‌న్యూస్: సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు నిరాటంకంగా కొనసాగించిన ఉద్యమం పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందని యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు మీగడ వెంకటేశ్వర రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిసీ కేశవరావు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కల్పనలు తెలియజేశారు. స్థానిక సుందరయ్య భవనంలో కుమారి అధ్యక్షతన అంగన్వాడిల జిల్లా స్థాయి శిక్షణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మొండిగా వ్యవహరించిన ఉద్యమాన్ని నీరుగారిచేలా వ్యవహరించిన పట్టించుకోకుండా పోరాట పటిమను చాటి ప్రభుత్వం దిగివచ్చేలా పోరాడారన్నారు. సమస్యలు ఏవైనా పోరాటాల ద్వారానే సాధించుకోవచ్చని నిరూపించారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాయళ్ల మాలకొండయ్య, మహాలక్ష్మి, రాధా, సీత, రజిని, రామ సుబ్బులు, ఎల్లమ్మ, మహిళా సంఘం నాయకులు ప్రసన్న, బషీరా తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు భరోసా కల్పించేందుకు టిడిపి 'శంఖారావం'



కందుకూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు జగన్ అరాచకాలను ఎండగట్టేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శంఖారావం పేరుతో మరో ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టారని కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావం పేరుతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియ చేస్తారని ఆయన తెలిపారు. 50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటిస్తారని తెలిపారు. ప్రతిరోజు మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు మాట్లాడుతూ శంఖారావం ద్వారా బాబు షూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ చేరువవుతారని తెలిపారు. జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై, అరాచక పాలనపై గొంతెత్తి ప్రజలకు మద్దతుగా నిలిచారన్నారు. వైఎస్సార్సీపీ నేతల అవినీతి, అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజుల పాటు 3132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా నారా లోకేష్ భరోసా ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు నేరుగా నారా లోకేష్తో తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ఉపాధ్యక్షుడు రవిచంద్ర, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ పోర్ట్ నిర్వాసితులు గుర్తుకొచ్చారా ఎమ్మెల్యే సార్!

**- జనసేన జిల్లా కార్యక్రమాల కార్యదర్శి కొణిదెన శ్రీనివాసులు**



కందుకూరు, మేజర్‌న్యూస్: దేశంలోనే ఇంతటి అద్భుతమైన ముఖ్య మంత్రి లేడు అభివృద్ధి చేయడం లో బ్రాండ్ అంబాసిడర్ గా జగన్ రెడ్డి గారిని గొప్పలు చెప్పిన స్థానిక ఎమ్మెల్యే మహీదర్ రెడ్డి నేడు తప్పు అంతా అధికారులదే అన్న రీతిలో రామాయపట్నం పోర్ట్ భూ నిర్వాసితులను మభ్యపెట్టడం మహీధర్ రెడ్డి కే చెల్లిందని జనసేన జిల్లా కార్యక్రమాల కార్యదర్శి కొణిదెన శ్రీనివాసులు అన్నారు. ఇటు ఉమ్మడి ప్రకాశం జిల్లా అటు నెల్లూరు జిల్లాలకే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం ప్రతిపాదించిన విధంగా భారీ తరహాలో రామాయపట్నం పోర్ట్ నిర్మాణం జరిగి ఉంటే రాష్ట్ర అభివృద్ధి లో కీలక భూమిక ఉండేది. నాడు తూతూ మంత్రంగా రాష్ట్ర ప్రభుత్వ ఆద్వర్యంలో పోర్ట్ నిర్మాణం మొదలైనప్పుడు భూ నిర్వాసితులకు నష్ట పరిహారం సంబంధించి సమగ్ర చర్యలు తీసుకోకుండా నేడు నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కోసం నిరాహారదీక్ష చేస్తాననడం ప్రజలను మభ్యపెట్టడం కాదా అని ప్రశ్నించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉండి కేవలం అధికారులనే బాధ్యులుగా చేయడం ఎంతవరకు సబబు అన్నారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ని ఒక మాట కూడా అనడం లేదంటే అంటే ఎన్నికల వేళ మీకు రావలసిన భరోసా కోసమే కదాఅన్నారు. చిత్తశుద్ధితో భూ నిర్వాసితులు పట్ల ప్రవర్తించాలే గానీ రాజకీయ లబ్ధి కోసం కాకూడదు అని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. కర్లపాలెం కు చెందిన భూ నిర్వాసితులకు నివాసయోగ్యమైన చోట ఇండ్ల స్థలాలు కేటాయించి, నేటికీ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ప్యాకేజీ ఇవ్వాలని , మత్స్యకారుల వేటకు వీలుగా జెట్టి నిర్మాణం పూర్తి చేయాలని సబ్‌కలెక్టర్‌ను కోరారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాజకీయ స్టంట్ లు వేసే వారి పట్ల ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని సమస్యలు పరిష్కారం కోసం నిజాయితీ గా పోరాడే వారికి పట్టం కట్టాలని శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.

# లారీని ఢీ కొన్న కారు

## సాఫ్ట్వేర్ ఇంజనీరు దుర్మరణం

అద్దంకి, మేజర్ న్యూస్: రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని కారు ఢీ కొట్టిన సంఘటనలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ దుర్మరణం చెందాడు. ఈ సంఘటన శనివారం వేకువ జామున 2.30 సమయంలో నామ్ రహదారిపై





సింగరకొండ అభయాంజనేయ స్వామి విగ్రహ సమీపంలో చోటు చేసుకుంది. అందిన సమాచారం మేరకు నెల్లూరు జిల్లా జలదంకి కి చెందిన శ్రావణ్ కుమార్ రెడ్డి (39) హైదరాబాద్ నుండి స్వగ్రామం బయలుదేరాడు. అయితే మార్గమధ్యంలో సింగరకొండ అభయాంజనేయ స్వామి విగ్రహం దాటిన తర్వాత నామ్ రహదారి పక్కగా ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న శ్రావణ్ కుమార్ రెడ్డి సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ప్రమాదాన్ని గుర్తించిన సంచార వాహన పోలీసులు కారులో ఇరుక్కుని పోయిన శ్రవణ్ కుమార్ రెడ్డిని బయటకు తీశారు. మృతి చెందినట్లు నిర్ధారించుకున్న పోలీసులు శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడి తల్లి సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# పాటల పోటీలు విజేతలకు బహుమతుల ప్రదానం



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక, సాహిత్య సేవా సంస్థ మరియు శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. మద్దాళి మాధవరావు ఆధ్వర్యంలో శతాబ్ది గాయకుడు ఘంటసాల 50వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక విద్యానికేతన్ హైస్కూల్ ప్రాంగణంలో ఘంటసాల చిత్రపటానికి మద్దాళి మాధవరావు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా 9, 10వ తరగతి విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన విజేతలు ఆర్.కిరణ్, పి.మణికంఠ, కె.మహిధర్, శ్వేతసింగ్, లాస్య, సుష్మ లకు శ్రీ అభయ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మద్దాళి మాధవరావు, హెడ్ మాష్టర్ శ్రీనివాసరావు, ప్రమీల చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, ప్రమీల, సి.హెచ్.వీరాంజనేయులు, పార్వతి, ఎన్.శిరీషా రాణి, అనురాధ, పవన్, సుమ తదితరులు పాల్గొన్నారు.

# కమీషనర్ విజయసారధిని కలిసిన షేక్ జిలాని



చీరాల, మేజర్ న్యూస్: మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన విజయ సారధిని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని కలుసుకున్నాడు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమీషనర్ ఛాంబర్‌లో శనివారం షేక్ జిలాని విజయ సారధిని కలుసుకుని పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ జిలాని మాట్లాడుతూ మున్సిపల్ కమీషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయ సారధి భవిషత్తులో మరెన్నో ఉన్నత పదోన్నతులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో దళిత బహుజన పార్టీ నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరపల్లి రంగారావు దరకాస్తు అందజేత

చీరాల, మేజర్‌న్యూస్: నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపునా నియోజకవర్గ ఇంచార్జి దేవరపల్లి రంగారావు ధరఖాస్తును అందజేశారు. విజయవాడ లోని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్, ఆంధ్రరత్న భవన్‌లో శనివారం దేవరపల్లి రంగారావు ఎన్నికల అధికారులకు తన ధరఖాస్తును అందజే శారు. ఈ



సందర్భంగా దేవరపల్లి రంగారావు మాట్లాడుతూ 2109 ఎన్నికల్లో చీరాల నియోజకవర్గం తరపునా పోటీ చేసి గణనీయమని ఓట్లు సాధించానని గుర్తు చేశాడు. తిరిగి 2024 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ తరపునే బరిలోకి దిగుతున్నానని, ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైయస్ షర్మిలమ్మ పార్టీలోకి చేరడంతో పార్టీ మరింత బలోపేతమైందని అన్నారు. నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటానని దేవరపల్లి రంగారావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలున్నారు.



## పాతూరులో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన యువత



ఒంగోలు, మేజర్‌న్యూస్: పాతూరులో వైసీపీ నుంచి యువత టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా పాతూరులో ర్యాలీ నిర్వహించారు. వైసీపీ వీడి టీడీపీలో చేరిన 15 కుటుంబాలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొన్నారు. టీడీపీ నాయకులు చీర్ల నాగార్జున యాదవ్, చింతం బాలకృష్ణ యాదవ్, చింతం కిరణ్ కుమార్ యాదవ్, చీర్ల హరికృష్ణ యాదవ్, పాశం వెంకటరావు యాదవ్, చెన్నుబోయిన దీన్ దయాళ్ యాదవ్, పాశం నాగేంద్ర యాదవ్, ముడియం శివ యాదవ్, షేక్ నాయబ్, దిబ్బమడుగు భరత్ కుమార్ యాదవ్, పటాన్ ఖాదర్ ఖాన్, మస్తాన్‌జీ, దగ్గు సాయిరాం (వాల్మీకి), నూకల భార్గవ్ (వైశ్య), దుగ్గిలి పవన్ కుమార్ (వాల్మీకి) ఉన్నారు.

## జగన్ రెడ్డి పాలలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి

### 15వ డివిజన్‌లో జనచైతన్య యాత్ర



ఒంగోలు,మేజర్‌న్యూస్: 15వ డివిజన్ అధ్యక్షులు మల్రిపూడి ఉదయ్, ఉపాధ్యక్షులు ఉంగరాల సాయి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసు కోవడంలో భాగంగా జనచైతన్య యాత్ర 83వ రోజు ఒంగోలులోని 15వ డివిజన్ రాంనగర్ 4,5,6 లైన్‌లలో పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు జనసేన నాయకులుతో మాట్లాడుతూ ఈ జగన్ రెడ్డి పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, ఉపాధి లేక నానా ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు మొహమ్మద్ యూనిస్, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి ఆకుపాటి ఉష, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు ఉంగరాల వాసు, తన్నీరు ఉష, 25వ డివిజన్ ఉపాధ్యక్షులు నరేష్ చెన్ను, వీర మహిళలు అనూష, మల్రిపూడి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

### గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల

అర్ధవీడు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అధికారం చెలాయిస్తున్న జగన్ రెడ్డి ఒక్క బీసీ సోదరునికి అయినా సబ్సిడీ ఋణం అందించారా అని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు అర్ధవీడు మండలం, దొనకొండ గ్రామంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అశోక్ రెడ్డి మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి బీసీలకు వెన్నుపోటు పొడిచాడని, ఎన్నికల సమయంలో బీసీ సోదరులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చక పోగా బీసీలపై దాడులు చేయటం, అక్రమ కేసులు పెట్టటం వైసీపీ నాయకుల దుర్మార్గపు పాలనకు నిదర్శనమన్నారు. నాడు తెలుగుదేశం హయాంలో బీసీ సోదరుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశాడని గుర్తు చేశారు. గిద్దలూరు నియోజకవర్గంలో బీసీ భవనాలను మంజూరు చేసి పనులను ప్రారంభిస్తే ఈ వైసీపీ పాలకులు ఎందుకు పూర్తి చేయలేకపోయారో సమాధానం చెప్పాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే బీసీలను అన్ని విధాల ఆదుకుంటాం రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ టీడీపీ, జనసేనలకు మద్దతుగా నిలిచి రాబోయే ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల



పార్టీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, ప్రధాన కార్యదర్శి కొణతం రంగారెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఈర్ల ఎర్రన్న యాదవ్, స్థానిక సర్పంచ్ సిరివెళ్ళ ఎస్తేరు రాణి, మాజీ సర్పంచ్ బండి నారాయణ రెడ్డి, యాచవరం సర్పంచ్ పీరయ్య, పాపినేనిపల్లె సర్పంచ్ పుల్లారావు, మాజీ ఎంపీటీసీ మండ్ల రంగయ్య, బోయపాటి వెంకటేశ్వర్లు, బియ్యాల నారాయణ, ఉపాధ్యక్షులు సూరె కృష్ణయ్య, క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి రంగారెడ్డి, మండల టీడీపీ నాయకులు, బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఒంగోలులో ఆర్యవైశ్య ఆరామ క్షేత్రం భవనం ప్రారంభం



### ఆర్యవైశ్యులంతా పాల్గొని ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలి

### ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని సహకారం మరువలేనిది

### మీడియాతో ఆర్యవైశ్యలవక్షేత్రం నిర్మాణ కమిటీ సభ్యులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని గోరంట్ల మల్టీప్లెక్స్ సమీపంలో నూతనంగా నిర్మించిన ఆర్యవైశ్య ఆరామ క్షేత్ర నూతన భవనాన్ని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా ఆదివారం ప్రారంభిస్తున్నట్లు ఆర్యవైశ్య ఆరామ క్షేత్రం అధ్యక్షులు మునగా వెంకట కృష్ణారావు పేర్కొన్నారు. నగరంలోని ఆర్యవైశ్య ఆర్య నక్షత్రం ఆవరణంలో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మునగ వెంకట కృష్ణారావు మాట్లాడుతూ గత పదుల సంవత్సరాలుగా పేద ఆర్యవైశ్యులు ఆ రామ క్షేత్రం లేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలను ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకుపోగా ఎవరికి ఇబ్బంది లేని స్థలం ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత సూచన మేరకు గుర్తించడం జరిగిందన్నారు. కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని ఆర్యవైశ్య ఆరామ క్షేత్రం కోసం ఇవ్వటం జరిగిందన్నారు. వెంటనే బాలినేని చేతుల మీదుగా శంకుస్థాపన చేసి కేవలం 11 నెలల సమయంలోనే ఆ రామ క్షేత్రం నిర్మాణం పూర్తి చేశామన్నారు. అన్ని విధాలుగా సహకరించిన ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి, ఆయన కుమారుడు ప్రణీత్ రెడ్డి చేతుల మీదుగా క్షేత్రాన్ని ఆదివారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఆర్యవైశ్యులంతా ఈ కార్యక్రమానికి విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుప్పం ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 22న ఆ రామ క్షేత్రాన్ని ప్రారంభించవలసి ఉండగా, ఎన్నికల షెడ్యూల్ వస్తుందని ఉద్దేశంతో ఈనెల 11వ తేదీన ఆరామక్షేత్రాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాసరెడ్డి చెప్పాడంటే చేస్తాడంతే అన్నారు. శ్రీబాపూజీ గోసంరక్షణ సంఘం అధ్యక్షులు తడపర్తి వాసు మాట్లాడుతూ బాపూజీ గో సంరక్షణ సంఘంలో కొంత భాగం స్థలం వివాదాస్పదంలో ఎన్నో సంవత్సరాల నుండి చిక్కు ముడులతో ఇరుక్కున్నాయన్నారు. ఈ విషయం బాలినేని, ఆయన తనయుడు ప్రణీత్ ఇలా దృష్టికి తీసుకో పోగా వెంటనే సమస్యను పరిష్క రించాలన్నారు. ఇందుకు కృతజ్ఞతగా ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు బాపూజీ భూ సంరక్షణ సంఘం వద్ద బాలినేని శ్రీనివాసరెడ్డికి, ఆయన కుమారుడు ప్రణీత్ రెడ్డిలకు సన్మానం ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో అమర శ్రీనివాసరావు, పరుచూరి రామస్వామి, తాత మధుసూదనరావు, ఆర్ఎస్ శ్రీనివాస్, దేవత వినోద్, బైసాని జగన్ మోహన్ రావు, నాగ సూరి ఆనందబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబును సిఎం చేసుకోవాలి:అనగాని





రేపల్లె, మేజర్‌న్యూస్: వైసిపి ప్రభుత్వం అవలంబించిన నిరంకుశ తత్వానికి ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో వెలక్కపోయిందని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు స్థానిక శాసన సభ్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ అన్నారు. శనివారం శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశాలు మేరకు రేపల్లె రూరల్ మండలం పేటేరు లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ ప్రోగ్రాం తెలుగుదేశం జనసేన పార్టీలు సంయుక్తంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న మన భవిష్యత్తు బాగుపడాలన్న వచ్చే 2024 ఎలక్షన్స్ రాష్ట్రంలో చంద్రబాబుని రేపల్లెలో అనగాని సత్యప్రసాద్‌ను గెలిపించుకుందాం అని ప్రతి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందచేశారు. జనసేన పార్టీ రేపల్లె పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏ నిరంకుశ ప్రభుత్వానికి సమర గీతం పాడేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. రానున్న ఎన్నికలలో జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని మహేష్ కోరారు. నిరుద్యోగులను జగన్ రెడ్డి నట్టేట ముంచారని జాబ్ క్యాలెండర్లు ప్రకటిస్తామని కల్లబొల్లి మాటలతో అలయాపన చేస్తున్నారని ఎన్నికల సమీపిస్తున్న వేళ తూతూ మంత్రంగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పంతాని మురళీధరరావు, జి.వి.నాగేశ్వరరావు, దేవగిరి శంకర్, చందోలు ప్రసాద్ వడ్డివారిపాలెం సర్పంచ్ వడ్డీ లక్ష్మాజి, రాష్ట్ర టిడిపి బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, రేపల్లె టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రేపల్లె శ్రీరామాంజనేయులు, జనసేన పార్టీ రేపల్లె మండల అధ్యక్షులు రేపల్లె జానకిరామయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు గోలి రామశేషు, డివియస్ఆర్ శాస్త్రి, తుళ్లూరు శ్రీనివాసరావు, వాకా శంకరరావు, డొక్కు శ్రీనివాసరావు, డొక్కు శివశంకరరావు, గోలి వెంకటేశ్వరరావు, గోలి సురేష్, బేతపూడి లూధర్,తోడేటి వీరాంజనేయులు, నలుకుర్తి రమేష్,పడవల శంకరరావు, తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత కావాలి

### ఏకెయూలో మొక్కలు నాటిన ఏపి ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణే ప్రపంచ మానవాళి ప్రధాన ధ్యేయమని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఏపి విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె. హేమ చంద్రారెడ్డి అన్నారు. స్థానిక ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయంలో శుక్రవారం జరిగిన మూడు రోజుల జాతీయ స్థాయి సెమినార్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ మారెడ్డి. అంజి రెడ్డి ఆధ్వర్యంలో ఏకెయూలో జరిగిన పలు కార్యక్రమాల్లో హేమ చంద్రారెడ్డి పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేశారు. ఏకెయూ ఎన్.ఎస్.ఎస్ విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ మండే. హర్ష ప్రీతం దేవ్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు చిన్నా,పెద్దా అనే తేడా లేకుండా, పండితులు, పామరులు అనే విషయాన్ని పక్కన పెట్టి ప్రతి ఒక్కరూ పల్లెల్లోనూ, పట్టణాలలోనూ, నగరాలలోనూ తప్పకుండా మొక్కలను నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏకెయూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజ మోహన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలా మణి, పాలక మండలి సభ్యులు డాక్టర్ కళ్యాణి, కొనిరెడ్డి. వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ డి. వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ కె.వి.ఎన్.రాజు లతో బాటు విశ్వ విద్యాలయంలోని పలు శాఖల అధిపతులు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, విశ్వ విద్యాలయం సిబ్బంది తో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.